# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
బుధవారం
25.2.2026

సంపుటి : 16 సంచిక: 149
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


## టీమ్ఇండియాకు పరాభవం



భారత్‌తో స్వదేశంలో ఇటీవలే ముగిసిన టీ20 సిరీస్‌లో ఓడిన ఆస్ట్రేలియా మహిళల జట్టు.. వన్డే సిరీస్‌ను మాత్రం విజయంతో ఆరంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మంగళవారం ఇక్కడ జరిగిన తొలి వన్డేలో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనను 6 వికెట్ల తేడాతో ఓడించింది. బ్యాటింగ్ వైఫల్యంతో భారత్ ఓటమిని మూటగట్టుకుంది. మొదట బ్యాటింగ్ చేస్తూ 52 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన జట్టును స్మృతి మంధాన (58), హర్మన్‌ప్రీత్ (53) ఆదుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ తర్వాత తొలి మ్యాచ్ ఆడిన ప్రతీక డకౌట్ అవగా షెఫాలీ, జెమీమా, దీప్తి సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరారు.ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (43) రాణించడంతో 48.3 ఓవర్లకు భారత్ 214 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ప్రత్యర్థి ఎదుట ఉంచగల్గింది.

# నేటి నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు






**నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం**

**1,495 కేంద్రాల్లో పరీక్ష రాయనున్న సుమారు 10 లక్షల మంది విద్యార్థులు**

**నిబంధనల సడలింపు: 5 నిమిషాల వరకు గ్రేస్ పీరియడ్‌కు అనుమతి**

**రవాణా ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు**

**విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 'టెలి-మానస్' హెల్ప్‌లైన్**

**గురుకులాల అభివృద్ధికి భారీ నిధులు.. ఒక్కో దానికి రూ.50 కోట్లు కేటాయింపు**

**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ విద్యా సమరానికి సంబంధించి ఇంటర్ విద్యాశాఖ కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం నుంచి ప్రథమ సంవత్సరం, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1,495 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈసారి పరీక్షా కేంద్రాల్లోకి నిర్ణీత సమయం కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు రికార్డు స్థాయిలో విద్యార్థులు హాజరవుతున్నారు. ప్రథమ సంవత్సరంలో 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరంలో 5,07,949 మంది చొప్పన మొత్తం 9,97,075 మంది విద్యార్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు మరియు అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచారు. పరీక్షల్లో పారదర్శకత కోసం ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు, గోడ గడియారాలను ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్ల నిఘాను కట్టుదిట్టం చేశారు.**

**చట్టం , స్టేట్ బ్యూరో:**

పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. మానసిక ఆవేదనను అధిగమించేందుకు నిపుణులతో కౌన్సెలింగ్ ఇచ్చేలా 14416, 80693 91416 నంబర్లను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులు ఈ నంబర్లకు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడమే కాకుండా మానసిక ధైర్యాన్ని పొందవచ్చని కృష్ణ ఆదిత్య సూచించారు. విద్యార్థులు ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని, చివరి నిమిషంలో కంగారు పడకుండా అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని ఆయన కోరారు. హోలీ పండుగ దృష్ట్యా పరీక్షా షెడ్యూల్‌లో చేసిన చిన్న మార్పులను విద్యార్థులు గమనించాలని సూచించారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం మరో భారీ అడుగు వేసింది. ఒక్కో గురుకులానికి సుమారు రూ. 50 కోట్లు కేటాయించి, వాటిని కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా అత్యాధునిక తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్‌లు, ఆధునిక వంటశాలలు మరియు వసతి గృహాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతులు అందించడమే లక్ష్యంగా 'యంగ్ ఇండియా స్కూల్స్' పేరిట ఈ విప్లవాత్మక మార్పులు చేపట్టబోతున్నారు.

గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఇటీవలి జేఈఈ మెయిన్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరచడం గమనార్హం. ఈ స్ఫూర్తితోనే ప్రభుత్వం గురుకులాల్లో మరిన్ని పరిపాలనాపరమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల హాజరు, ఆరోగ్యం, విద్యా ప్రగతిని పర్యవేక్షించేందుకు 24 మాడ్యూళ్లతో కూడిన ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించబోతున్నారు. ఐదు కొత్త వృత్తి విద్యా కళాశాలల ఏర్పాటు ద్వారా అగ్రికల్చర్, నర్సింగ్, ఫార్మసీ వంటి రంగాల్లో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని బోర్డు హెచ్చరించింది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను కేంద్రాల్లోకి అనుమతించబోరు. పరీక్షా పత్రాల భద్రత కోసం ప్రతి పేపర్‌పై ప్రత్యేక క్యూఆర్ కోడ్, సీరియల్ నంబర్లను ముద్రించారు. విద్యార్థుల హాల్ టికెట్లు వాట్సాప్ మరియు వెబ్‌సైట్ ద్వారా ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు మార్చి 18 వరకు కొనసాగనున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ ముందస్తు చర్యలు ప్రశంసనీయమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం రవాణా సౌకర్యాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించింది. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా తమ పరీక్షలను రాయవచ్చని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు స్పెషల్ అకడమిక్ కమిటీలను కూడా వేశారు. విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా ఇంటర్ బోర్డు అడుగులు వేస్తోంది. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఆపకూడదని, అటువంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మొత్తానికి రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో, పూర్తి భద్రత మధ్య ఇంటర్ పరీక్షలు జరగబోతున్నాయి.

విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పరీక్షలు మొదటి మెట్టు వంటివని, క్రమశిక్షణతో కూడిన ప్లానింగ్‌తో విజయం సాధించాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ. 50 కోట్ల నిధులతో గురుకులాలు కొత్త వెలుగులు సంతరించుకోనున్నాయి. విద్యా రంగంలో వస్తున్న ఈ సమూల మార్పులు తెలంగాణను విద్యా హబ్‌గా మారుస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. రేపటి పౌరులను తీర్చిదిద్దే ఈ మహా యజ్ఞంలో విద్యాశాఖ తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తోంది.

## విప్లవ పోరాటానికి ముగింపు



**దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు**

**మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం పతనం**

**రాష్ట్ర ప్రభుత్వ పునరావాస చర్యలతో లొంగుబాట్లు**

**పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది**

**వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ**

**చట్టం హైదరాబాద్**

తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మంగళవారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.

**కేంద్ర కమిటీలో మరో ముగ్గురే..**

మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగడం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. అగ్రనేతల లొంగుబాటు విషయంలో చొరవ చూపి మానవతా దృక్పథంతో చర్యలు తీసుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) ఐజీ సుమతి, ఆమె సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. త్వరలో మావోయిస్టు పార్టీలోని వివిధ క్యాడర్లకు చెందిన 50 మందికి పైగా ఆయుధాలతో లొంగిపోనున్నట్లు సమాచారం.

## 25మంది ఎమ్మెల్యేల రహస్య మంతనాలు

**బీఆర్ఎస్ మునిగిపోయిన నావ**

**కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు దిమ్మదిరిగే షాక్**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



**చట్టం హైదరాబాద్:**

కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీలో ముసలం ప్రారంభమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఫోన్‌లో మాట్లాడుకున్నారని చెప్పారు. మంత్రి పదవుల కోసం రెండు జిల్లాల ఎమ్మెల్యేలు రహస్య భేటీలు నిర్వహించారన్నారు. కరీంనగర్ పార్లమెంటరీ

మిగతా 2లో..

## తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో కిషన్‌రెడ్డి భేటీ
- వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి విమానాశ్రయాలపై చర్చ

02




## చుక్క రక్తం కారకుండా..

- ఒకరి విషయం మరొకరికి తెలియకుండా..
- గుట్టుగా పావులు కదిపిన నిఘా బృందాలు
- చివరి వరకూ రహస్యంగానే వ్యవహారం
- వరుస లొంగుబాట్ల తర్వాత ఒక్కొక్కరితో ఎస్ఐబీ కమ్యూనికేషన్
- వారిలో విశ్వాసం కల్పించి లొంగుబాటుకు మార్గం సుగమం

02



CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# అడవిని కాపాడుకోవడం అందరి బాధ్యత



**చట్టం ధర్పల్లి:** అటవీ సంపదను కాపాడుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తుకారాం రాథోడ్ సూచించారు. మంగళవారం మండలం లోని సీతయ్యపేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో, సర్పంచ్ భూమేష్, ఉపసర్పంచ్ చంద్రకాంత్, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వేసవిలో అడవుల్లో రగిలే అవకాశం ఉన్నందున, నిప్పు నుంచి అడవిని ఏ విధంగా కాపాడుకోవాలి, మంటలు ఆర్పే విధానం, పై సమావేశం లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాది పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

**వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం**



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జి.కళ్యాణి పై దుండగులు ఈనెల 22న దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్, పెంటరాజు, కొడిమ్యాల పురుషోత్తం, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, స్రవంతి, అపర్ణ, నాయిమా నాసారి న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సిగరేట్లపై టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక దాడులు



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నకిలీ సిగరేట్ల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు. వేములవాడలోని పలు కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, పాన్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని సి.ఐ స్పష్టం చేశారు. జిల్లాలో ఇటువంటి అక్రమ విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం ఆధారంగా ఈ దాడులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నకిలీ సిగరేట్ల తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, నకిలీ సిగరేట్లకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. అక్రమ కార్యకలాపాల నిర్మూలనలో ప్రజల సహకారం కీలకమని తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు ..

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే వికారాబాద్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుక రావాలన్నారు.

# పసికందు ఘటనకు కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలి



**తక్షణమే పోలీసులు వారిని అరెస్టు చేయాలి**

**చట్టం రామకృష్ణాపూర్:** ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందుకు జరిగిన ఘటనను నిరసిస్తూ రామకృష్ణాపూర్ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అమరవీర్ల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన గ్రామం పెత్తందారులు, అగ్ర కులాల నాయకులపై ప్రభుత్వపరంగా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసులలో ఎలాంటి పక్షపాతం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన జోక్యం చేసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో తమ రజక కుల సంఘాల తరపున రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కొలిపాక మల్లికార్జున్, నడికోట తిరుపతి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో కి కాంగ్రెస్ నాయకుల సన్మానం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల మోస్రా మండల ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలను చేపట్టిన ఎన్. సాయికుమార్ ను మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలతో, శాలవాలతో, ఘనంగా సన్మానించి అభినందనలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండల కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి వస్తే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. సన్మానించిన వారిలో వర్ని ఏఎంసి వైస్ చైర్మన్ కొత్మిర్‌కార్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు పిట్ల శ్రీరాములు, బిల్లా రాజశేఖర్ రెడ్డి, షేక్ ఇంతియాజ్, సైనాపురం నర్సారెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# మోస్రాలో డ్వాక్రా మహిళా సమైక్య భవన స్థల పరిశీలన

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల మోస్రా మండల కేంద్రంలోని డ్వాక్రా మహిళా సమైక్య భవనం కోసం, పీఎం పాఠశాలల భవనాల స్థలాల పరిశీలన కోసం స్థలాలను పరిశీలించినట్టు మోస్రా తహసిల్దార్ బొడ్డు రాజశేఖర్ తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ మహిళ డ్వాక్రా భవనం, పీఎం పాఠశాలకు భవనాల మంజూరు అవ్వడం చాలా అభినందించదగిన విషయమని తహసిల్దార్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వర్ని ఏఎంసి వైస్ చైర్మన్ కొత్తి మిర్కర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు పిట్ల శ్రీరాములు, బిల్లా రాజశేఖర్ రెడ్డి, సైనాపురం నర్సారెడ్డి, మండల సిబ్బంది రాజు భాస్కర్ తదితరులు ఉన్నారు.



# చుక్క రక్తం కారకుండా..

**హైదరాబాద్:**

ఎక్కడో శ్రీకాకుళంలో మొదలైన నక్సల్బరీ పోరాటం అనేక మలుపులు తిరిగి.. నక్సలైట్ల నుంచి మావోయిస్టులుగా మారి.. జనతన సర్కార్ అంటూ సొంత సామ్రాజ్యాన్ని స్థాపించి.. రెడ్ కారిడార్‌తో హడలెత్తించిన మావోయిస్టు ఉద్యమానికి తెలంగాణ పోలీసులు ముగింపు పలికారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుత రథసారథి, కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీతోపాటు మావోయిస్టు కురువృద్ధుడు రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, ఆంధ్రాకు చెందిన నూనె నర్సింహారెడ్డిలను లొంగుబాటలోకి తీసుకురావడం వెనుక తెలంగాణ పోలీసులు అరుదైన వ్యూహాన్ని అనుసరించారు. ఒకరి లొంగుబాటు సమాచారం మరొకరికి తెలియకుండా జాగ్రత్త పడ్డారు. ఇటీవల లొంగిపోయిన వారిలో అడవుల్లో ఉన్న అగ్రనేతల సన్నిహితులను గుర్తించి.. వారి ద్వారా కొంత రాయబారం నడిపారు. గత ఏడాది మే 21న మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన తర్వాత పార్టీ పగ్గాలను అనధికారికంగా దేవ్‌జీ స్వీకరించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పటికే మావోయిస్టుల సురక్షిత లొంగుబాటుకు అవకాశం ఇవ్వాలని ప్రజా సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్న క్రమంలో నంబాల మరణం తర్వాత పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోను రాసిన లేఖ సంచలనం సృష్టించింది. పార్టీ సైద్ధాంతిక వైఫల్యాలతోపాటు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడంలో విఫలమైందని సోను పేర్కొన్నారు. లొంగుబాటుకు సంబంధించి నంబాలతోనూ చర్చ జరిగిందన్నారు. అయితే నంబాల మరణం తర్వాత పార్టీ కమ్యూనికేషన్ వ్యవస్థ విచ్ఛిన్నమైందని తెలుస్తోంది. అధికార ప్రతినిధిగా అభయ్ పేరిట దేవ్‌జీ ప్రకటనలు జారీ చేస్తున్నప్పటికీ.. ఇతర కేంద్ర కమిటీ సభ్యులను కలుసుకుని సోను లేఖపై చర్చించడానికి ఆయన



చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని సమాచారం.

**ఆశన్నను కలిసేందుకు దేవ్‌జీ విఫలయత్నం..**

సోను లేఖ తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆశన్న అలియాస్ రూపేష్‌ను కలవడానికి దేవ్‌జీ ప్రయత్నించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. కర్రెగుట్టల నుంచి సోను ఉన్న ప్రాంతానికి వెళ్లేలోపు మూడు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్ల నుంచి దేవ్‌జీ త్రుటిలో తప్పించుకున్నట్లు తెలంగాణ నిఘా వర్గాలు ట్రాక్ చేశాయి. దీంతో ఆశన్నను కలవలేక దేవ్‌జీ బృందం అతికష్టంతో కర్రెగుట్టలకు చేరుకున్నట్లు తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే సోను గత ఏడాది అక్టోబరులో 50 మందికి పైగా మావోయిస్టులతో ఆయుధాలతో సహా వెళ్లి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోయారు. ఇది జరిగిన పది రోజులకే ఆశన్న సైతం 200 మందికి పైగా మావోయిస్టులు, 150కి పైగా ఆయుధాలతో ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఇంకా మిగిలిన వారిలో కీలకమైన ఆజాద్ తదితరులతో టచ్‌లోకి వెళ్లిన నిఘా బృందాలు.. వారిలో నమ్మకం కల్పించి లొంగుబాటుకు ఆయుధాలతో సహా రప్పించగలిగారు. పదుల సంఖ్యలో మావోయిస్టులను సరెండర్ చేసుకుంటూ.. ఆ విషయాలు వివిధ మాధ్యమాల ద్వారా అడవుల్లో ఉన్న అగ్రనేతలకు తెలిసేలా చర్యలు తీసుకున్నారు. ఆపరేషన్ కగార్ ముగింపునకు, మావోయిస్టు రహిత దేశం లక్ష్యానికి ఈ ఏడాది మార్చి 31 డెడ్‌లైన్‌గా కేంద్రం ప్రకటించి కఠినమైన చర్యలు తీసుకుంటున్న క్రమంలో 'పోరు వద్దు.. ఊరు ముద్దు' అంటూ అడవుల్లో ఉన్న అన్నల కుటుంబ సభ్యుల చేత మాట్లాడించి.. వాటికి భారీగా పోలీసులు ప్రచారం కల్పించారు.

**రాజిరెడ్డికి విశ్వాసం కల్పించడం ద్వారా..**

ఈ క్రమంలో తొలుత రాజిరెడ్డితో టచ్‌లోకి వెళ్లిన పోలీసు బృందాలు ఆయనకు విశ్వాసం కల్పించి, తర్వాత దేవ్‌జీని కాంటాక్ట్‌లోకి తీసుకున్నారని సమాచారం. లొంగుబాటు తప్పదని అర్థమైన తర్వాత మధ్యలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పోలీసులపై కొంత అపనమ్మకాన్ని పెంచుకున్న దేవ్‌జీ.. తెలంగాణ పోలీసుల మాటలను కొన్నాళ్లు విశ్వసించకుండా ఉన్నారని సమాచారం. గత కొద్ది నెలలుగా ఎస్ఐబీ బృందాలు దేవ్‌జీ విశ్వాసాన్ని చూరగొనడానికి పలు ప్రయత్నాలు చేసి ఆయనకు తెలంగాణ పోలీసులపై నమ్మకం కలిగేలా చూడగలిగారు. తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ విషయంలోనే పోలీసులు కాస్త ఎక్కువగా కష్టపడినట్లు తెలుస్తోంది. ఆయన నమ్మకాన్ని పొందడం, తమపై నమ్మకం కల్పించడంలో సక్సెస్ అయిన తర్వాత దామోదర్‌తో కలిసి తెలంగాణ కమిటీలో పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన నూనె నర్సింహారెడ్డికి సులభంగా నచ్చజెప్పి తమ బాటలోకి తెచ్చుకున్నారని సమాచారం. రాజిరెడ్డి, దేవ్‌జీ, దామోదర్‌లు ఒక్కసారి కలుసుకునే వరకు అంతా కలిసి లొంగిపోనున్నామనే విషయం వారికి తెలియకుండా పోలీసులు జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది.

**బుల్లెట్‌కు బుల్లెట్‌తో కాదని..**

'బుల్లెట్‌కు బుల్లెట్‌తో కాదు.. వారికి బతుకు ఇవ్వడానికి ప్రయత్నించండి' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని సీరియస్‌గా తీసుకుని లొంగిపోయిన మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తున్న విషయాన్ని మీడియా ద్వారా గట్టిగా ప్రచారం జరిగేలా పోలీసు ఉన్నతాధికారులు కృషి చేశారు. గతంలో సుదీర్ఘకాలం ఎస్ఐబీలో పనిచేసిన ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి లొంగుబాట వ్యూహాన్ని రచించగా, ఎస్ఐబీ ఐజీ సుమతి సమర్థవంతంగా నమ్మకస్తులైన ఎస్ఐబీ సిబ్బంది ద్వారా పావులు కదిపి కథ తుది అంకానికి చేరేలా జాగ్రత్తలు తీసుకున్నారు. మంగళవారం జరిగిన అగ్రనేతల లొంగుబాటు సమయంలో మీడియాతో మాట్లాడిన రాజిరెడ్డి.. తమ లొంగుబాటులో అనేక ప్రశ్నలున్నాయన్నారంటే పోలీసు వ్యూహాలేంటో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టుల విషయంలో మృదు వైఖరితో ఉందనే విషయంపై కేంద్రం నుంచి ఒత్తిడి వచ్చినా, కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినా.. తాము అనుసరిస్తున్న వైఖరితోనే ఎండ్‌కార్డ్ సాధ్యమవుతుందన్న విషయాన్ని కేంద్ర హోంశాఖ అధికారులకు అర్థమయ్యేలా చేతల ద్వారా తెలంగాణ పోలీసులు చూపించారు.

# తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

**న్యూఢిల్లీ:**

తెలంగాణలోని వివిధ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి సమీక్షించారు. రాజీవ్‌గాంధీ భవన్‌లోని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి కార్యాలయంలో మంగళవారం ఆయనతో కిషన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని విమానాశ్రయాల అభివృద్ధిపై పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్‌కుమార్‌తో కలిసి సమగ్రంగా చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి సహా తెలంగాణలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై విస్తృతస్థాయిలో కేంద్రమంత్రులు చర్చించారు. ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలు, కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా.. వేగంగా పూర్తయ్యేలా.. సమయానుకూలంగా సమీక్ష నిర్వహించాలని ఇద్దరు మంత్రులు నిర్ణయించారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో మొత్తం 953 ఎకరాల భూమి విమానాశ్రయం కోసం అందుబాటులోకి వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. దీంతో 2,500 మీటర్ల రన్‌వే నిర్మాణం




చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చే జూన్‌లో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని అధికారులు చెప్పారు. మరోవైపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, అయితే రన్‌వే నిర్మాణానికి రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న ప్రస్తుత భూమిని వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లిలో విమానాశ్రయం కోసం 980 ఎకరాల భూమిని గుర్తించామని.. దీనికి సంబంధించిన ఫీజిబిలిటీ స్టడీ కూడా జరుగుతున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో విమానాశ్రయ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు అందించేందుకు కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

# 25మంది ఎమ్మెల్యేల రహస్య మంతనాలు

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గ పరిధిలోని మునిసిపాలిటీల కౌన్సిలర్లు, కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లను మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సన్మానించారు. తర్వాత పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి గుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంజయ్ మాట్లాడుతూ.. ''8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సోమవారం ఓ చోట రహస్యంగా భేటీ అయ్యారు. మంత్రుల కమీషన్లు, కలెక్షన్లపై చర్చించుకున్నారు.. వారి అవినీతి వల్ల పార్టీ భ్రష్ఠు పట్టిపోతోంది. మంత్రులుగా మాకు అవకాశం ఇవ్వండి అంటూ రాహుల్‌గాంధీకి లేఖరాశారు. ఇది వాస్తవం' అని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, తమకు నిధులివ్వడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నారాజ్‌గా ఉన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాన్ని కూల్చే అవకాశం ప్రతిపక్షాలకు ఇవ్వరని, వారే ఆ పని చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ 'మునిగిపోయిన' నావ అని పేర్కొన్న సంజయ్.. ఆ పార్టీని రక్షించడం ఎవరి తరమూ కాదని తేల్చిచెప్పారు. మునిసిపల్ ఎన్నికల్లో 7 కార్పొరేషన్లలో ఆ పార్టీ అడ్రస్ గల్లంతు కాగా, అంతకుముందు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులే దొరక లేదన్నారు. 'కరీంనగర్ నగర పాలక సంస్థను బీజేపీ గెలుచుకోవడం మామూలు విషయం కాదు. ఇదొక కల. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై మేయర్ పదవి బీజేపీకి దక్కకుండా కుట్ర చేశాయి. కానీ, ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆ పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు చేసి స్వచ్ఛందంగా బయటికొచ్చి బీజేపీకి మద్దతునిచ్చారు.' అని సంజయ్ అన్నారు. 'సంజయ్ అనే నేను పార్టీలో లేకుంటే కుక్కలు కూడా పట్టించుకోవు. మా పార్టీలో ప్రతి కార్యకర్తకూ బీజేపీ కార్యాలయమే ఓ దేవాలయం, పార్టీకంటే మేమే గొప్ప అనుకున్న వారంతా తెర మరుగయ్యారు' అని సంజయ్ పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20% కేటాయించాలని డిమాండ్

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని మదర్స్ కమిటీ మరియు బాలల హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేశాయి. మంగళవారం వికారాబాద్‌లోని బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ, గత ప్రభుత్వంలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రస్తుతం కేటాయించిన 7.3 శాతం నిధులు కేవలం జీతాలకే సరిపోతున్నాయని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం విద్యకు 20 శాతం కేటాయింపులు చేయాలని కోరారు. మదర్స్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు బిస్మిల్లా బేగం మాట్లాడుతూ, ప్రభుత్వం తన వాగ్దానాన్ని నిలబెట్టుకుని విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా విద్యకు అధిక నిధుల కోసం విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. వచ్చే బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించకపోతే తల్లిదండ్రులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాగరాజు, అంజమ్మ, పోచమ్మ, ప్రసన్న రాణి, సునీత, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆశలత, దేవకుమారి, ఉమాదేవి, శ్రీలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# 108 కలశాలతో కోటి తలంబ్రాల దీక్ష కరపత్రాలవిష్కరన



**చట్టం సిద్దిపేట (దుబ్బాక) :** భద్రాచలం సీతారాముల కల్యానికి గోటి తలంబ్రాలు అందించడానికి కొండపాక గ్రామం సిద్ధమైందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. దీనికి సంబందించిన కరపత్రాలు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కొండపాక భక్త మార్కండేయ దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ 26తేదీ గురువారం నాడు 108 కలశాలతో భద్రాచలం నుండి వస్తున్న గోటి తలంబ్రాలకు స్వాగతం పలికి, భక్తితో ఒలిచి అందజేయనున్నారని, ఇట్టి పుణ్య కార్యక్రమంలో అందరు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు మంతెన నాగరాజ, ఆనంద్, భరత్, యాదగిరి, రఘు, నవీన్, చంద్రమౌళి, రవీందర్, వెంకటేశం, బాలయ్య, శ్రీహరి, ప్రసాద్, రాకేష్ విజయ్, చరణ్, నాగరాజు, కిషన్, మార్కండేయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 26 న హిందూ జోడో యాత్రను విజయవంతం చేయండి

**కల్కి ధామ్ ఆశ్రమం ధర్మగురు శ్రీ డా. సరస్వతి ఆనంద మహారాజ్**



**చట్టం, బాసర :** ఈనెల26 వ తేదీన ఉదయం బాసర లోని హరి హర కాటేజ్ కల్కి ధామ్ ఆశ్రమం నుండి టాక్లి గ్రామం వరకు శోభా యాత్ర చేపట్టి అదేవిధంగా టాక్లి నుండి ముధోల్ లోని బసవ గార్డెన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని కర్కిదాం ఆశ్రమం ధర్మ గురువు డాక్టర్ సరస్వతి ఆనంద మహారాజ్ తెలిపారు. మహిళల మంగళ హారతుల మధ్య భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమం ఉంటుందని బాసర మండల ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హాజరై సనాతన ధర్మాన్ని కాపాడాలని, హిందూ జోడో యాత్రను దిగ్విజయం చేయాలని కోరిన నిర్మల్ జిల్లా వీర శైవ లింగాయత్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కల్కిదాం ఆశ్రమ ధర్మ గురువు డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సత్పురుషుడు అ కృపతో ఒక అద్భుతమైన కార్యక్రమం వీరశైవ లింగాయత్ బలిజ కమిటీ సభ్యులతో కలిసి దాదాపు ముధో నియోజకవర్గంలోని ప్రతి గ్రామా గ్రామాన సమస్త హిందూ బంధువులు సంఘటితంగా ఉండాలని నేటి సంఘర్షణలను గట్టిగా ఎదుర్కొని నిలబడాలని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుదుర దూర ప్రాంతాల నుండి అనేకమంది సాధు జంతువులతో వచ్చి పూలమాత వేద వర్గాలను విడనాడి ఒక మంచి సమాజ నిర్మాణం కోసం గత 12 దశాబ్దంలో జగద్గురు మహాత్మ బసవేశ్వరులు ఈ మార్గాన్ని చూపించారని అందరు కలిసి ఆయన మార్గంలో నడుస్తూ ఒక అద్భుతమైన సమాజాన్ని నిర్మించే విధంగా ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గంగాధర్ పాటిల్, అధ్యక్షులు శంకర్ పాటిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ పటేల్, బాసర మండల వీర శైవ లింగయత్ కమిటీ మాజీ అధ్యక్షులు దేవుని శంకర్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్‌లో బాన్సువాడ మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం న్యూస్ మోస్రా :** కరీంనగర్లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడకు చెందిన మలిదశ ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమ్మేళనంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై విస్తృత చర్చ జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టు తీర్పును గౌరవిస్తూ ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సదుపాయం, అలాగే గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా క్రమబద్ధంగా చర్యలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షునిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన ఉడుత గంగాధర్ గుప్తకు సభలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ మలిదశ ఉద్యమకారుల మండల అధ్యక్షులు గంజివారి చందు, జిల్లా మీడియా పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో మొక్కజొన్న నేలపాలు

**చట్టం కోటగిరి /పోతంగల్ :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కొడిచర్ల గ్రామంలో సోమవారం మండలంలోని సాయంత్రం అకస్మాత్తుగా వీచిన తీవ్రగాలుల వల్ల చేతికొచ్చే సమయంలో ఉన్న మొక్కజొన్న పంట నేలకొరిగాయి మరో 15 నుండి 20 రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న పంట గాలి బీభత్సానికి తట్టుకోలేక నేలకొరిగాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొక్కజొన్న పంటలు సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు పంట ఆదాయం వచ్చేదని రైతు మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడి కొరకు డబ్బులను అప్పుగా తేవడం జరిగిందనీ పంటకు దిగుబడి బాగా వస్తే అప్పు కట్టాలని అనుకున్నాను. వర్షాకాల పంట కూడా వర్షాల కారణంగా నీట మునిగి దిగుబడి రాలేదు మళ్లీ ఇప్పుడు ఈ మొక్కజొన్న పంటలు కూడా నేలకొరిగాయి ప్రభుత్వం రైతులను పట్టించుకోని పంట నష్టపరిహారం అందించాలని రైతులు కోరారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
బుధవారం
25.2.2026


# అకాల వర్షం... అపార నష్టం...!

**చట్టం, నిర్మల ప్రతినిధి :**



నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గ లో భైంసా కుబీర్ కుంటాల ముధోల్ మండలాలతోపాటు నిర్మల్ కడెం ఖానాపూర్ సారంగాపూర్ తదితర మండలంలో సోమవారం అల్పపీడన ధోరణితో కొన్నిచోట్ల అకాల వర్షానికి ఎదురుగాలులు భీభత్సంగా రావడంతో పంట పొలంలో ఉన్న మక్కా, జొన్న, పంటలతో పాటు క్షణగా వరి, పెద్ద జొన్న లాంటి కొన్ని పంటలు నీలకొరగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆకాశంలో మబ్బులు రావడంతో సాయంత్రం సమయంలో భయంకర గాలితో పాటు అక్కడక్కడ వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు నేలకొరిగి అకాల వర్షానికి అపార నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం వర్షాకాలంలో ఖరీఫ్ సీజన్లో కూడా సోయా, మినుము, పెసర లాంటి పంటలు అతి వృష్టి వర్షంతో పంటలు చేతికి వచ్చేసరికి భారీ వర్షాలతో నీటి మునగడంతో అప్పటికే రైతు అపర నష్టం కాగా రవి సీజన్లో కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఆరంగాళ్ళ కష్టపడి అహర్నిశలు వాన అనక ఎండా అనకా తమ తమ పంట పొలంలోని రైతు పనులు చేసుకుంటూ, భూమసాని నమ్మి కష్టపడి పండించిన పంటను ప్రకృతి సహకరించ పోవడంతో రైతులు కుదేలు అయినారు. కొందరు రైతులు కౌలుకు కొన్ని వేలు వెచ్చించి పంటలు తీసినప్పటికీ ఈ సంవత్సరం వారికి అనుకూలంగా లేకపోవడంతో రైతు నోట్లో మట్టి అనే చెందగా మారింది. అకాల వర్షానికి మక్కా పంటలు పూర్తిగా నేలకొరకడంతో కొందరు రైతులు నేరుగా పచ్చని మక్క పంటలను వారిని సైతం పశువులకు పెట్టడం జరిగింది. దీనితో శనగ పంటలు మూడు నెలల పంట ఎండి పోయడానికి రావడంతో ముందే కూలీలు దొరకక పోవడంతో పక్కనున్న మహారాష్ట్ర ప్రాంతం నుండి కూలీలు వచ్చి పంటలను కోసి చేన్లో ఉంచగా భీభత్స గాలివానతో శనగ పంట ఎగిరిపోవడంతో పాటు వరి మొక్క పంటలు పూర్తిగా దీనితో కనీసం కౌలు రైతుల డబ్బులతో పాటు పెట్టుబడి డబ్బులు రాకపోవడంతో రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు. అంతేకాకుండా టమాట వంకాయ కూర గాయలు కూడా భారీగా నష్టపోవడంతో రైతులు ఏమి చేయాలో అని నెత్తిన పెట్టుకొని దిగులు చెందుతూ దివాలా తీశారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెల్లించకపోవడంతో ఇప్పుడుకైనా రైతుల పట్ల ప్రభుత్వం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నష్టపరహాన్ని చెల్లించే విధంగా చూడాలని రైతులు తమ తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. కష్టపడే కర్షకుడికి ఇన్ని కష్టాల మన దేశంలో ముఖ్యంగా దేశ సైనికులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు రైతులపైనే ఆధారపడవలసిన భారత దేశ ప్రజలు రైతులకు ప్రకృతి సహకరించకపోవడంతో ఇలాంటి అకాల వర్షాలతో అపార నష్టం జరగడం వలన ప్రతి రైతు కన్నీటి పర్యాంతమై దిగులు చెందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ పంట నష్టపోయిన రైతుల పొలంలోకి వెళ్లి వారికి మనోధైర్యాన్ని అందించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి నష్టపరిహారం అందించే విధంగా చూస్తానని రైతులకు మనోధైర్యాన్ని అందించారు.

## మహిళా సంఘాల ఉత్పత్తులను ఆదరించాలి.. కల్తీలేని స్వచ్ఛత వారి సొంతం

**రైతుబజార్‌లో మహిళా సంఘాల మార్కెటింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** దళారీ వ్యవస్థ లేకుండా రైతులు తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందుతూ, వినియోగదారులకు తక్కువ ధరకే తాజా కూరగాయలు అందిస్తున్న సిద్దిపేట రైతు బజార్ అద్భుతమైన సక్సెస్ మోడల్ అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. నాబార్డ్, గ్రామీణ బ్యాంక్, సెర్ప్ సహకారంతో రైతు బజార్ ప్రాంగణంలో మహిళా సంఘాల (ఎస్ హెచ్ జి) కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెటింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. నిత్యం వేలాది మందితో ఇసుకేస్తే రాలనంత రద్దీగా ఉండే ఈ రైతు బజార్ నిర్వహణకు భవిష్యత్తులో ఇబ్బంది రాకుండా ప్రాంగణం వెలుపల షాపులు నిర్మించాం. వాటి అద్దెతో పాటు, ఆ రోజుల్లోనే రూ.30 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఒక సుస్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం. మహిళా సంఘాల వారు కేవలం వ్యాపారులు కారు. వారు తయారు చేసే ఉత్పత్తుల్లో ఎలాంటి కల్తీ ఉండదు. కూరగాయల కోసం వచ్చే పట్టణ ప్రజలు.. స్వచ్ఛమైన, నాణ్యమైన ఈ మహిళా సంఘాల వస్తువులను కూడా కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలి. ఈ సెంటర్‌లో నాణ్యమైన తేనె, పసుపు, కారం, పప్పులు, చిరుతిళ్లు, చేనేత వస్త్రాలు, జూట్ బ్యాగులు, హ్యాండ్ బ్యాగులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయి. సిద్దిపేట పరిసర గ్రామాలలోని మహిళా సంఘాలన్నీ ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలి. తాము తయారు చేసే ఉత్పత్తులను ఇక్కడ విక్రయించుకుంటూ ఆర్థికంగా మరింత బలోపేతం కావాలి.

## రైతులకు యూరియ అందేలా చర్యలు తీసుకోవాలి.



**చట్టం నవీపేట్ :** రైతులకు యూరియా అందేల చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు మంగళవారం అగ్రికల్చర్ ఆఫీసర్ నవీన్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ యాప్ తో ఎలాంటి ప్రయోజనం లేదని రైతులు యూరియ సకాలంలో అందుకోలేకపోతున్నారని అన్నారు. రైతులు యూరియా కోసం వేరే మండలాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. సీజన్లో ఎరువులు దొరకకుంటే రైతులకు ఎంతో నష్టం వాటిల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు ఇంతవరకు రాలేదని రైతులకు రైతుబంధు నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, మండల అధ్యక్షులు చిన్న వడ్డెన్న, సంఘం సుధాకర్, ఎస్ గోపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం ఎల్ ఈడి టీవీ అందజేత



**చట్టం కథలాపూర్ :** పోసానిపేట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా గ్రామ సర్పంచ్ ఆకుల సుజాత రాజేందర్ ఆధ్వర్యంలో 43 ఇంచుల ఎల్ ఈడి టీవీని పాఠశాలకు అందజేశారు. దాదాపు రూ.20,000 విలువ గల ఈ టీవీ విద్యార్థుల విద్యా నాణ్యత పెంపొందించేందుకు ఉపయోగపడనుంది. డిజిటల్ పాఠ్యాంశాల ప్రదర్శన, విద్యా వీడియోల ద్వారా సులభంగా బోధన నిర్వహించేందుకు ఈ టీవీ తోడ్పడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఆధునిక సాంకేతిక వనరులు అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ విద్యార్థులు కూడా సమాన అవకాశాలు పొందగలరని పేర్కొన్నారు. పాఠశాల తరఫున సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి, విద్యా ప్రోత్సాహానికి ఇటువంటి కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుండేటి రవికుమార్, ఉపసర్పంచ్ గడ్డం రాజేందర్, వార్డు సభ్యులు రాగుట్ల తిరుపతి, బత్తుల అశోక్, రామిల్ల అశోక్, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ : మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 85 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హైస్కూల్ విద్యార్థులకు అవసరమైన విద్యాసరఫరాలను అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి పేరు తెచ్చాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పరీక్షల్లో 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు రూ.2000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఈ ప్రోత్సాహకంతో విద్యార్థులు మరింత ఉత్సాహంగా చదువుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, నర్సింలు, దామోదర్, గిరిధర్, శ్రీనివాస్, శంకర్, సలీం, రాములు, స్వప్న, సౌజన్య, వీణ, సంతోషిమాత, లక్ష్మణ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను స్థానికులు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**బంజెరుపల్లెలో గ్రామ సమస్యలపై సమావేశం**



**చట్టం నారాయణరావుపేట :** నారాయణరావుపేట మండలంలోని మాటిండ్ల మధిర గ్రామ పంచాయతీ పరిధిలోని బంజెరుపల్లెలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ పర్శరాములు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బర్మ రామచంద్రము, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వ్యవసాయానికి సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన కాలువల ద్వారా ముందుగా ముత్యంపేట చెరువును నింపి, అక్కడి నుంచి గ్రామానికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా లేకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యను ఇప్పటికే జిల్లా నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గతంలో కూడా రైతుల సమస్యలను విని శాశ్వత పరిష్కారం కోసం హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటులో కూడా అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే గ్రామం నుంచి చెరువు వరకు, చెరువు పరిసర ప్రాంతాల నుంచి ఇండ్లను కలుపుతూ సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో రహదారి నిర్మాణం చేపట్టే అంశాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బీరప్ప గుడి వద్ద అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో అందుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయని, మిగిలిన అర్హులకు కూడా త్వరలోనే ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్మ రామచంద్రము, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, ఉపసర్పంచ్ పర్శరాములు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కూరటి రాజయ్య, మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం, గోపులపూర్ గ్రామ అధ్యక్షుడు కూరటి చంద్రం, సీనియర్ నాయకులు కంకణాల రమేశ్, కొత్త ఎల్లయ్య, చంద్రం, శ్రీకాంత్, దొండది యాదగిరి, రవి, మల్లయ్య, శ్రీనివాస్, దొండది రాజయ్య, దెబ్బ వీరయ్య, రాజయ్య, పర్స బీరయ్య, మహేష్, గుడిసె మల్లయ్య, కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సాంబయ్యపల్లే గ్రామానికి చెందిన చల్లా బాలకృష్ణ అనారోగ్యం కారణంగా మృతి చెందగా తన ఒకే పాఠశాలలో 20042005 సంవత్సరంలో పదవతరగతి వరకు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆర్థిక సాయంగా బాలకృష్ణ కుటుంబ సభ్యులకు విరాళంగా అందించారు. తోటి మిత్రులు ఏకమై స్నేహితుడి కుటుంబ సభ్యుల పండగ నిలవడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. తోటి మిత్రుడి కుటుంబానికి మిత్ర బృందమంతా ఇప్పటికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మిత్రులు ఏకమై తీర్మానం చేశారు. ముదురు రాజ్ కుమార్, నీల రమేష్, పోతరాజు మల్లేష్, బూరుగు సంతోష్ కుమార్, ఈసం సాంబయ్య, అమితాబచ్చన్, బొడ్డుల హరిప్రసాద్, కత్తి మంజుల, పూజారి శ్రవణ్ కుమార్, తోటీ మిత్రులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో పసికందు హత్య ఘటనపై తీవ్ర ఆగ్రహం

**నిందితుల అరెస్ట్‌కు డిమాండ్ చేసిన ప్రగతిశీల మహిళా సంఘం**

**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మేర మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత పేర్కొన్నారు. అగ్రకుల దురహంకారంతో చాకలి కుటుంబంపై దాడి చేసి, తల్లి కళ్లముందే పసికందును కాళ్లతో తన్ని గొంతు నులిమి హత్య చేయడం అమానుషమని తీవ్రంగా ఖండించారు. దైవ దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం వద్ద డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా కుల ఆధిపత్య అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను మరియు ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం ఘోరమని తెలిపారు. ఒక తల్లి ఎదుటే పసికందును హత్య చేయడం మానవత్వానికి మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా నిందితులను అరెస్ట్ చేయకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత కలవరపెడుతున్నాయని అన్నారు. ప్రతిపక్ష నేతల మౌనం కూడా ఇటువంటి సామాజిక అణచివేతలకు పరోక్ష మద్దతుగా కనిపిస్తోందని విమర్శించారు.
ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత మరియు బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య విలువలకు ముప్పు అని హెచ్చరించారు. కులవివక్ష నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**
పసికందు హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.
వేగవంతమైన న్యాయ విచారణ కోసం ప్రత్యేక లేదా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి.
బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలి.
బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.
కుల వివక్ష, మహిళలపై హింస నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రగతిశీల మహిళా సంఘం ప్రకటించింది.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :**
జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్ , డీఈఓ రేణుకా దేవి,, డీపీఓ జయసుధ, ఆర్డిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర గ్రామానికి చెందిన యువకుడు అలెగామ కార్తీక్ రావు, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మృతి చెందగా స్థానిక బాసర ఎస్. బీ. ఐ లో మృతి చెందిన వ్యక్తికి ప్రమాద బీమా కలిగి ఉండడంతో రూ. 40లక్షల రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన( పి ఎం ఎస్ బి వై) పథకం కింద 4 లక్షల రూపాయల ప్రమాద బీమా చేసుకోవడంతో మొత్తం 44 లక్షల రూపాయల చెక్కును బాధితుడి తండ్రి విఠల్ రావుకు ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ జి.రాంచందర్ రావు, చీఫ్ మేనేజర్ కే సురేష్.బాసర బ్రాంచ్ మేనేజర్.జి.అశోక్ కుమార్, చేతుల మీదుగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ... భవిష్యత్తు కోసం చాలా మంది మనుషులు కుటుంబానికి భరోసా కలిగించేలా ఎన్నో ప్రణాళికలు వేసుకుంటారని ఒక్కోసారి అనుకోని ప్రమాదాలు వాటన్నింటినీ తలకిందులు చేసే అలాంటి సమయాల్లో కుటుంబానికి కనీస ఆర్థిక సహాయం ఉండటం ఎంతో అవసరం అన్నారు. అందుకే బీమా చేసుకోవడం చాలా ముఖ్యమని ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ)అందిస్తున్న ఇది అద్భుతమైన ప్రమాద బీమా కొరకు కేవలం రూ.2000 చెల్లిస్తే ప్రమాదంలో రూ.40 లక్షల వరకు ప్రమాద బీమా పథకం ద్వారా రూపాయలు పొందుతారు, ఇప్పుడు మళ్ళీ 3 వేల రూపాయల ఇన్సూరెన్స్ చేసుకుంటే 60 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఖాతాదారులు, రైతులు బ్యాంకు వివరాలు ఎవరికి చెప్పొద్దని ఓటిపి నంబర్లు చెప్పకుండా సైబర్ నేరాలపై జాగ్రత్త ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా బాట



**చట్టం కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్ ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు ఆధ్వర్యంలో విద్యుత్ అధికారి ఏఈ హైమద్ అలీ నేతృత్వంలో గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు వీధి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కారం చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ శంకర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు అసిస్టెంట్ లైన్మెన్ ప్రశాంత్ సిఎల్ సుధాకర్ నాయకులు చిన్న రాయన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై ఈఓకు వినతి పత్రం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని మంగళవారం బాసర ఆరవ వార్డులో గత నాలుగు నెలలుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు అనేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగలక్ష్మి అశోక్ నేతృత్వంలో మంగళవారం బాసర మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ కు ఫిర్యాదు చేసి అనంతరం మా సమస్యలు తీర్చాలని ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు. డ్రైనేజీలో పడిపోయిన పైప్‌లైన్‌ను మార్చి, నల్లాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి కోసం వేరే కాలనీలకు వెళ్లాల్సి వస్తోందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బి. రేవతి, కవిత, పుష్పలత, జ్యోతి, రేష్మ, తదితర మహిళలు తదితరులు ఉన్నారు.

## మోడల్ రైతు బజార్‌లో రైతులతో హరీష్ రావు ఆత్మీయ భేటీ

**చట్టం – సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని మోడల్ రైతు బజార్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రైతులతో ఆత్మీయంగా ముచ్చటించారు. రైతు బజార్‌లో అందుతున్న సేవలు, సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, గతంలో ఉన్న సౌకర్యాలతో పోల్చితే ఏమైనా మార్పులు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను వెల్లడించారు. రైతు బంధు నిలిచిపోయిందని, విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదని తెలిపారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంట పంటకు రైతు బంధు సకాలంలో అందేదని, 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే వ్యవసాయ రంగం బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అమలైన పథకాల వల్ల రైతులకు లాభం చేకూరిందని గుర్తుచేశారు. హరీష్ రావు మాట్లాడుతూ, పంట పంటకు రైతు బంధు అందించే విధానం గతంలో అమలులో ఉండేదని, ప్రస్తుతం మాత్రం ఓట్లకు ఓట్లు అన్నట్టుగా మారిందని విమర్శించారు. రైతుల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పండిస్తున్న కూరగాయల గురించి అడిగి తెలుసుకున్న హరీష్ రావు, వారితో కొంతసేపు ముచ్చటించి వారి వద్ద నుంచి కూరగాయలు కొనుగోలు చేశారు. రైతు బజార్‌లో ఈ సందర్శన చర్చనీయాంశంగా మారింది.



# బాలలందరికీ న్యాయం కోసం

- బాలల ఉజ్వల భవిష్యత్తు కోసం బడిలో చేర్పిద్దాం
- ప్రచార రథం ప్రారంభించినతూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

చట్టం, తూప్రాన్.:




బాలలందరికీ న్యాయం కోసం బాలల ఉజ్వల భవిష్యత్తు కోసం బడిలో చేర్పిద్దాం అంటూ తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ప్రచార రథం ప్రారంభించి మాట్లాడుతూ విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 2001 లో స్థాపించ బడి గత 2 దశాబ్దాల పైబడి తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల యందు బాలబాలికలపై మరియు స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పనిచేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది మరియు బాలల హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేస్తూ అనేక మంది బాల కార్మికులకు పని నుండి విముక్తి కల్పించి, బడిలో చేర్పించి, వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవితంలో సమూల మార్పునకు కృషి చేస్తున్నది అని అన్నారు. మన మెదక్ జిల్లాలో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కొరకు ఆక్సెస్ టూ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అను నూతన ప్రాజెక్టు రూపకల్పన జరిగింది అని తెలిపారు. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యాలు బాలల హక్కుల పరిరక్షణ మనందరి భాద్యతగా స్వీకరిద్దాం అని అన్నారు. దేశంలో బాల కార్మికులందరిని బడిలో చేర్పించడం తద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం.బాల్య వివాహాలు లేని దేశంగా భారత్ ను తెలంగాణ రాష్ట్రాన్ని మరియు మెదక్ జిల్లాను నిర్మించడం. బాలలపై లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం మరియు వారికి అండగా నిలిచి సహకరించడం.బాలల అక్రమ రవాణ మరియు వెట్టి చాకిరీ వ్యవస్థను నిర్మూలించడం.బాలలందరి హక్కులను సంపూర్ణంగా పరిరక్షించడం అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయడం. బాల్యం పిల్లల హక్కు: మనిషి జీవితంలో బాల్యం ఎంతో ముఖ్యమైన, మధుర మైన, మధురమైన వయస్సు. ఒక వ్యక్తి బాల్యం ఏ విధంగా గడిచించి అనే అంశం మీద ఆధారపడి ఆ వ్యక్తి జీవితం పరిపూర్ణంగా రూపుదిద్దుకుంటుంది. చిన్న నాటి నుండి పిల్లల మనస్సులపై ఎన్నో విషయాలు ముద్ర వేస్తుంటాయి. అందువలన మన బాలలను అర్థం చేసుకోవాలి. హక్కులు పెద్దలకు మాత్రమే ఉన్నాయనే భావనలో చాలామంది ఉన్నారు. బాలలకు హక్కులున్నాయనే అంశాన్నిఈ మధ్యనే అందరం గుర్తిస్తున్నాము.భారత రాజ్యాంగంలో బాలల హక్కుల గురించి చట్టాలను పొందుపరిచారు... ముఖ్యంగా బాల్య కార్మిక నిర్మూలన : బాలకార్మిక (నిషేద & నియంత్రణ) చట్టం 2016 ప్రకారం పిల్లలను పనిలో పెట్టుకుంటే 3 సం॥ల పాటు జైలు | శిక్ష లేదా రూ॥20,000/ నుండి రూ॥ 50,000/ ల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇంటి పనుల కొరకు పిల్లలను నిర్బంధంలో ఉంచడం హక్కుల ఉల్లంఘన అవుతుంది. అంతేకాక వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం 1976 ప్రకారం కూడా శిక్షార్హులే... బాల్య వివాహాలు: 18 సం॥లు నిండని అమ్మాయికి, 21 సం॥లు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్ట రీత్యా నేరం. దీనిని అతిక్రమించిన వారు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమాన మరియు ఇందులో భాగస్వాములైన తల్లిదండ్రులు మరియు బంధుమిత్రులు కూడా అందరూ శిక్షారులు. కావున బాల్య వివాహాలను ప్రోత్సహించరాదు. బాలలపై లైంగిక వేధింపులు: బాలలలో అసభ్యకరంగా మాట్లాడినా, లైంగిక వేధింపులకు గురిచేసినా మరియు ఏవిధమైన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పోక్సో చట్టం 2012 ప్రకారం పది సంవత్సరాల జైలు శిక్ష లేదా జీవిత ఖైదుగా శిక్ష విధించడం జరుగుతుంది. బాలల అక్రమ రవాణా: 18 సం॥ల లోపు బాలలు అక్రమ రావాణాకు గురియైన కాని, అసంకల్పిత గృహదాస్యం, బలవంతంగా బాలకార్మికులుగా మార్చడం మరియు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడ్డ వ్యక్తులకు పోక్సో చట్టం 2012 ప్రకారం 5 సం॥ల జైలుశిక్ష | మరియు జరిమానా విధించబడును.ఈ విధంగా బాలల హక్కుల పరిరక్షణకు అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అంతర్జాతీయ సంస్థలు, సామాజిక సేవా సంస్థలు, కార్యకర్తలు కృషి చేస్తున్నప్పటికి ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, నేటికి అక్కడక్కడ బాలల చేత వెట్టి చాకిరీ చేయించడం, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. దేశ వ్యాప్తంగా పై సమస్యల పరిష్కారికి స్వచ్ఛంద సంస్థలు, మరియు ప్రభుత్వంతో కలిసి ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా మెదక్ జిల్లాలలో బాలల హక్కుల పరిరక్షణ కొరకు విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ భాగస్వామ్యాన్ని సీకరించింది. అందుకొరకు మీ అందరి సహకారాన్ని భాగస్వామ్యాన్ని కోరుతూ బాల్య వివాహాలు లేని, బాల కార్మికులు లేనీ మరియు బాలల అక్రమ రవాణా లేని భారత దేశం కొరకు కృషిచేస్తున్నది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సంస్థ ప్రతినిధులు, తహసిల్దార్ అర్.ఐ ప్రేమ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దట్టమైన అడవిలో ఏకాకి పోరాటం



**చట్టం అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గోగులపూడి గ్రామం చుట్టూ క్రూరమృగాలు దట్టమైన అడవి జనసంచారానికి 10 కిలోమీటర్ల దూరం అయినా సరే, ఆ అడవినే నమ్ముకుని గత 15 ఏళ్లుగా ఒకే ఒక కుటుంబం జీవనం సాగిస్తోంది. కావడిగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గోగులపూడి గ్రామంలో నివసిస్తున్న ఆ కుటుంబం దీనస్థితిపై మీడియా కథనాలతో ఎట్టకేలకు మానవత్వం స్పందించింది. పరిపాలన సౌలభ్యం కోసం అందరూ ఊళ్లు విడిచి వెళ్లినా, గురుగుంట్ల రెడ్డియ్య , భార్య లక్ష్మి, కుమారుడు గంగిరెడ్డి మాత్రం తమకు ఈ అడవే లోకమని అక్కడే ఉండిపోయారు. చావైనా బ్రతుకైనా ఇక్కడే అని వారు భీష్మించుకోవడంతో, కనీసం వారికి కనీస అవసరాలైనా తీర్చాలనే సంకల్పంతో ములకలపల్లి, అశ్వారావుపేట రిపోర్టర్లు నడుం బిగించారు. వారు చేసిన ప్రయత్నం ఫలించి పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి రామావత్ అనిష్ రూపంలో ఒక దాత ముందుకు వచ్చారు. రమావత్ అనిష్ సుమారు 15 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, సోలార్ లైట్లు, పండ్లు, తినుబండారాలను అందజేశారు. వీటిని తీసుకుని మీడియా సోదరులు పోతుగంటి క్రాంతి, ఉదయరాఘవేంద్ర, కావడిగుండ్ల సర్పంచ్ బాడిష లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, గురుగుంట్ల బాబురెడ్డి, గోగులపూడి వాసులు తదితరులు గుబ్బల మంగమ్మ ఆలయం నుండి సుమారు 5 కిలోమీటర్లు కాలినడకన ఆ వస్తువులను మోసుకుంటూ దట్టమైన అడవి గుండా ప్రయాణించి పాత గోగులపూడి చేరుకున్నారు. రెడ్డియ్య కుటుంబానికి ఆ వస్తువులను అందజేసి వారికి మేమున్నామనే భరోసా ఇచ్చారు. వారికి శాశ్వత నివాసం కల్పించడమే మా లక్ష్యంగా జనజీవనంలోకి రాలేని ఆ కుటుంబానికి అడవిలోనే అన్ని సౌకర్యాలు కల్పించేలా దాతలతో చర్చిస్తున్నామని తెలిపారు.

**కలెక్టర్, ఐటీడీఏ స్పందించాలి!**

ఒక కుటుంబం ఇంతటి గడ్డు పరిస్థితుల్లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించి, వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు.

**దాతలకు విజ్ఞప్తి**

ఈ ఏకాకి కుటుంబానికి సాయం చేయాలనుకునే వారు కావడిగుండ్ల గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులను, గోగులపుడి వాసులను సంప్రదించి తమ వంతు సహకారాన్ని అందించవచ్చని, రాబోయే రోజుల్లో వారికి శాశ్వత నివాస గృహాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో రాము, మంగిరెడ్డి, బాబు రెడ్డి, గోగులపూడి యువత పాల్గొని తమ సేవాగుణాన్ని చాటుకున్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అంతా సిద్ధం



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభమగును. పరీక్ష కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గూడూరు నుండి 115 ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల, దామరావంచ నుండి 108 ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు, కస్తూరిభా కళాశాల, బ్రాహ్మణపల్లి నుండి 85 ప్రథమ మరియు ధ్వితీయ సంవత్సర విద్యార్థులు, మహాత్మ జ్యోతిభ పూలె కళాశాల, గుమ్ముదూరు నుండి 150 ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు హాజరు అవుతారు. పరీక్ష కేంద్రంలో పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. ప్రతిరోజు పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించబడుతాయి. పరీక్షలు తేదీ 25.02.2026 నుండి 13.03.2026 వరకు జరుగును. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు మొబైల్ ఫోన్స్ మరియు చేతి గడియారలు పరీక్ష హాలులోకి అనుమతించబడవు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.పరశురాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపార్మెంటల్ ఆఫీసర్ ఎండి సయ్యద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండాలి



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జెడ్పి సిఈఓ, జుక్కల్ ప్రత్యేక అధికారి చందర్ నాయక్ వారాంతపు సమావేశం నిర్వహించడం అయింది.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, EGS సభ్యులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యదర్శులు రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అలాగే ఈజీఎస్ అధికారులకు ఉపాధి హామీ పనులను గ్రామాలలో కల్పించాలని సూచించడం అయినది. ఇందిరమ్మ ఇళ్లు ,లేబర్ టర్నౌట్ అండ్ మొబైలైజేషన్, పంచాయతీరాజ్ పనుల,నర్సరీ, శానిటేషన్కం పోస్ట్ షేడ్ తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ రాము జుక్కల్ గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా ఉపాధి హామీ పనులు...



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహాదేవ్ కుంట లో చురుకుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు ఈరోజు ఉపాధి హామీ కూలీలు 182 హాజరైనారు ఉపాధి హామీ కూలీలకు ఈ సందర్భంగా బస్వాపూర్ గ్రామ సర్పంచ్. శ్రీమతి. రమణ సురేష్. మాట్లాడుతూ కూలీలు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు వచ్చి 12 గంటలకు వెళ్లాలని ప్రతి ఒక్కరు సమయం పాటించాలని కూలీలకు విజ్ఞప్తి చేశారు.

బస్వాపూర్ గ్రామంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని 125 రోజు పని కల్పించే విధంగా కృషి చేస్తామని. కూలీలకు కూలి డబ్బులు తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తామని. ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనితో పాటు గ్రామ అభివృద్ధికి సహకారించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ. సర్పంచ్. ఉపాధి హామీ. ఫీల్డ్ అసిస్టెంట్. బి. రాజు. జిపి కారోబారి. ఎం. గంగారం. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. శ్రీమతి. నస్రిన్. శ్రీమతి. పర్వీన్. శ్రీమతి. లక్ష్మి బాయ్. ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు



**చట్టం – సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనక రాజన్న శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ దశను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనాలని సూచించారు. సంవత్సరం పొడవునా కష్టపడి చదివిన శ్రమకు తగిన ఫలితం తప్పకుండా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విజయమే తమ గర్వకారణమని పేర్కొన్నారు.

## షాద్‌నగర్‌లో గంజాయి దందా బట్టబయలు

- బాలల వాహనాల తనిఖీలో పట్టుబడ్డ కిలో గంజాయి
- బాలల ప్రధాన నిందితుడు సంతు పరారీ... గాలింపు చర్యలు ముమ్మరం
- బాలల వివరాలను వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్

చట్టం షాద్ నగర్ ప్రతినిధి:–




షాద్‌నగర్ పట్టణంలో అక్రమ గంజాయి వ్యాపారంపై పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీలో భాగంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సుమారు ఒక కిలో నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ కె. విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఎస్సై శ్రీక ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 1 కిలో గంజాయి లభించింది. పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం యాదవ్ (30), బీహార్‌కు చెందిన రజన్ కుమార్ చౌదరి (35) లను అరెస్ట్ చేసి, రెండు మొబైల్ ఫోన్లు, రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఫరూఖ్‌నగర్‌లో నివసిస్తున్న సంతు అనే వ్యక్తి వద్ద నుంచి కిలోల చొప్పున గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా, ప్రధాన నిందితుడు సంతు పరారీలో ఉన్నాడని పోలీసులు వెల్లడించారు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం గురించి సమాచారం ఉన్నవారు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## పరీక్ష కేంద్ర్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్

**సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లా పరిధిలోని మొత్తం 28 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో 12,334 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పరీక్షలు తేది: 25022026 నుండి 18 032026 వరకు, ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు 25022026 నుండి 18032026 వరకు,ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు.

**విద్యార్థులకు సూచనలు:**

పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని, కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణాకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## పరీక్ష కేంద్ర్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి :

ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని భూపాలపల్లి ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లా పరిధిలోని మొత్తం 08 పరీక్ష కేంద్రాల్లో(భూపాలపల్లి 02, కాటారం 02, చిట్యాల 02, మహాదేవపూర్ 01, తాడిచర్ల 01) తేది 25022026 నుండి 18032026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25022026 నుండి 18032026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఎస్పీ హెచ్చరించారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే జారే



**చట్టం, అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో బుధవారం రూ.3 కోట్ల 63 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే జారే పాల్గొననున్నారు. మండల పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాల విస్తరణ, సామాజిక వసతుల మెరుగుదల వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమాలకు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల అధికారులు, మండల స్థాయి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన విభాగాల ప్రతినిధులు, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ సేవాదళ్ నాయకులు, ఇంచార్జ్‌లు, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, అభిమానులు తదితరులు హాజరుకావలసిందిగా కోరారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం పేపర్ మిల్ గ్రామంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి పనులను పేపర్ మిల్ గ్రామ సర్పంచ్ జూబెరుద్దీన్ ఆకస్మికంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జుబెరుద్దీన్ ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకం ఏప్రిల్ నుండి ప్రధానమంత్రి వి జి రామ్ జి రామ్ నామకరణం చేపడుతూ పని దినాలు ప్రతి కూలి సభ్యునికి 125 రోజులు పెంచుతున్నట్లు గుర్తు చేశారు. ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలతో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. కూలీలు సమయ పాలన పాటించి కొలతల ప్రకారం పనులు పూర్తి చేపట్టాలని తెలిపారు. ఉపాధి పనులు చేపడుతున్న కూలీలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు సేద తీసుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించి కూలీలను ఆదుకోవాలని క్షేత్ర సహా సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుబేరుద్దీన్, ఉప సర్పంచ్ అఫ్జల్ ఖాన్, క్షేత్రస్థాయి సిబ్బంది నసీర్ ఉపాధి హామీ కూలీలు, తదితరులు ఉన్నారు.

## మూగజీవాల పట్ల దాతృత్వం చాటుకున్న డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళ్తున్న డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబు, గమనించడం జరిగింది .వెంటనే స్పందించిన డి పి ఆర్ ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ గారు వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించడం జరిగింది. ప్రస్తుతం అది కోలుకున్నది. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ పశుపక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణాకటాక్షాలు మనకు సిద్ధిస్తాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించాలని చెప్పారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం 56 వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని పారుపల్లి వీధి లో శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం లో బుధవారం నుండి ఆదివారము వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం 56 వ వార్షిక బ్రహ్మోత్సవాలు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారు ఐదు రోజుల కార్యక్రమాల ప్రణాళికతో అంగరంగ వైభవం గా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ కమిటీ మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారు తెలియజేస్తున్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపేట జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

## బిట్స్ హై స్కూల్‌లో అవగాహన సదస్సు




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సంయుక్తంగా బిట్స్ హై స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ గుడ్ టచ్-బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, సైబర్ భద్రతపై విద్యార్థులకు వివరించారు. అపరిచితుల ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వేధింపులు ఎదురైతే 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో 100కు, సైబర్ నేరాల కోసం 1930కు కాల్ చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేపట్టిన రీజినల్ మేనేజర్




**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో మంగళవారం రెండు ప్రమాద బీమా చెక్కులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి కుటుంబ సభ్యులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకం లో చేరిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశత్తుగా మరణించిన కుటుంబాలకు ఆసరాగా ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున చెక్కులు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తక్కువ ప్రీమియంతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకంలో సభ్యులుగా చేరి ప్రమాదవశత్తుగా అనుకోకుండా జరిగే ప్రమాదాలు సంభవించిన కుటుంబాలకు ఆసరాగా ఆర్థిక సాయం చేకూరుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి, గ్రామ సర్పంచ్ గియాజుద్దీన్, ఉప సర్పంచ్ నాగేష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ హనుమంత్ పాటిల్, మాజీ సర్పంచ్ కలీం బేగ్, నీలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు మిర్జా ఇమామ్ బేక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మీర్జా అవేజ్ బేగ్, ఎఫ్ ఓ ఎస్ గణేష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీసీ పాయింట్ తానాజీ మమత, సి ఏ గంగాధర్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## లింగంపేట్ టు ఎల్లారెడ్డి వయా పర్మల్ల మీదుగా బస్సు నడపాలి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రం నుండి వయా పరమల మీదుగా ఎల్లారెడ్డికి ఆర్టీసీ బస్సు నడపాలని వివిధ గ్రామాల సర్పంచులు మంగళవారం ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ ను అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యపల్లి, శెట్పల్లి, పర్మల్ల, సజ్జనపల్లి, ఎక్కపల్లి, శివపూర్, బికనూర్ గ్రామాల సర్పంచులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపేట్ నుండి పర్మల్ల ఎల్లారెడ్డి మీదుగా బస్సు నడుపుట గురించి వివిధ గ్రామ పంచాయతీల తీర్మానాలు ఇవ్వడం జరిగిందన్నారు, తాము సూచించిన విధంగా లింగంపేట్ టు ఎల్లారెడ్డి వయా పర్మల్ల మీదుగా ఆర్టీసీ బస్సు నడిపితే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని దానితోపాటు ఆర్టీసీ కూడా మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ రూట్లో బస్సు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతుందన్నారని అన్నారు. బస్సు నడుపుటకు డిఎం గారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్పల్లి సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ యాదవ్, అయ్యపల్లి సర్పంచ్ గోనె లింగం, పర్మల్ల సర్పంచ గడ్డం బాబాయ్ నరేష్, ఎక్కపల్లి సర్పంచ్ దూషణ గారి దుర్గవ్వ గారి పర్వయ్య, అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యఫ్.ఎల్.యస్ ఫైనల్ ఆసిస్మెట్‌కు విద్యార్థులను సంసిద్ధం చెయ్యాలి

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి.**



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించినట్టు కాంప్లెక్స్ ప్రధాన శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం, రాయడం తో పాటు గణిత సామార్థ్యాల పైన దృష్టి పెట్టాలన్నారు.యఫ్. ఎల్ యస్. కార్యక్రమంలో అన్ని సబ్జెక్టులో అన్ని సామర్థ్యలను పెంపొందించి నిపుణ్ విద్యార్థులను తయారు చెయ్యాలన్నారు. ప్రతి పాఠశాలలో యఫ్. ఎల్. యస్ ప్రోగ్రామ్ ఫైనల్ అసిస్మెంట్ కు విద్యార్థులను సంసిద్ధం చెయ్యాలని సూచించారు. ప్రతి నెల పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి, విద్యార్థుల విద్యార్థుల హాజరు పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల వారిగా మిడ్ లైన్ ఫలితాలని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పై ఉపాధ్యాయలు జాగ్రత్త వహించాలని, అర్హులు అయినా విద్యార్థుల స్కాలర్షిప్స్ పొందేలా కృషి చేయాలి అన్నారు. గణిత లో మోడల్ లెస్సన్ దామోదర్ విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ దత్తురాజ్, సిఆర్పీలు సత్యనారాయణ, దర్శన్, ప్రధానోపాధ్యాయులు మంజుల, క్రిష్ణ, సుజాత, గోవర్ధన్ లాల్, ఉపాధ్యాయలు రజని ప్రియా, దుప్యా, స్వప్న, సాయిచందన, పద్మ జ్యోతి తోపాటు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ కు బయలుదేరిన భైంసా డిపో ఆర్టీసీ కార్మికులు

**చట్టం, భైంసా :** ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఆర్టీసీ ఉద్యోగస్తులు ప్రభుత్వంలో విలీనం, 2021 వేతన సవరణ, పనిచేస్తున్న ఉద్యోగస్తులందరిని రెగ్యులర్ చేయడం, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, యూనియన్ ల పునరుద్ధరణ లపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల కాలం గడిచినా ఆనేక పర్యాయాలు యూనియన్ లు వినతి పత్రాలు సమర్పించినా ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఫిబ్రవరి 24 న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి భైంసా ఆర్టీసీ జేఏసీ సిద్ధమై సోమవారం చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి బయలుదేరింది. ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా పనిభారం పెంచి ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గించి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టడం దుర్మార్గమని, ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇంకా జాప్యం చెయ్యడం చాలా సిగ్గుచేటని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీసీ జెసి భైంసా డిపో నాయకులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 24 న జరగబోయే "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భైంసా ఆర్టీసీ జేఏసీ నాయకులు చలో సెక్రటరీ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి భైంసా నుండి భారీ సంఖ్యలో బయలుదేరినారు.



# ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలు మాట్లాడితే ఒళ్ళు పగుల్తది

**సీఎం అయినా గుణం మారని రేవంత్...**
**షబ్బీర్ అలీపై సిబిఐ విచారణ జరపాలి..**
**ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి..**

**చట్టం ప్రతినిధి కామారెడ్డి**

కామారెడ్డిలో పోటీ చేసి ఓడిపోయిన సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి పై పగ పట్టి నిధులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అదే కొడంగల్ కు మాత్రం వేలాది కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే కామారెడ్డి, కొడంగల్ లో ఖర్చుపెట్టిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కామారెడ్డిలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి అనంతరం వెంకటరమణారెడ్డిని పరామర్శించిన ఆయనతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్యాయాలు, అక్రమాలు, దాడులు చేసిన రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటికీ ఆయన గుణం మాత్రం మారలేదని ఆరోపించారు. ఇక్కడ ఏడు సార్లు ఓడిపోయిన వ్యక్తి, తలపై రూపాయి పెడితే అర్థ రూపాయికి కొనని షబ్బీర్ అలీ రెండేళ్లుగా అరాచకాలు, అక్రమాలు, ప్రోటోకాల్ కు వ్యతిరేకంగా చేస్తున్న చర్యలు హర్షించదగినవి కావన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి సరైంది కాదని, ప్రతిదానికి సమాధానం ఇస్తామన్నారు. కన్నుకు కన్ను, ప్రజాస్వామ్యానికి ప్రజాస్వామ్యం, ఫ్యాక్షనిజానికి ఫ్యాక్షనిజం తప్పకుండా చూపిస్తామని.. ఏదో నిర్ణయించుకుని ఎక్కడికి వస్తారో రావాలని, అవసరమైతే. సీఎంను కూడా రమ్మనాలని సూచించారు. మరోసారి ఇలాంటి దాడులకు దిగితే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు ఎముకలు విరిచేస్తారని హెచ్చరించారు.

**కామారెడ్డి ప్రజలు నిన్ను ఏడుసార్లు ఓడించినా నీకు గుణం రాలేదని, బుద్ధి కూడా మారలేదన్నారు.**



**షబ్బీర్ అలీ వెనుక రోహింగ్యా ముస్లింలు..**

నీ స్థానంలో నేను ఉంటే నాలుగు సార్లు బాయిలో దూకి చచ్చిపోయే వాడినన్నారు. కామారెడ్డి ప్రజలు నిన్ను ఎన్నటికీ అంగీకరించరన్నారు. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి పనుల్లో అక్రమాలు, తప్పుడు పనులు చేయడం వల్లనే నీకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. దేశవ్యాప్తంగా కామారెడ్డి ఎమ్మెల్యేకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఇద్దరు సీఎంలను ఓడించిన వీరున్ని కన్న నేల కామారెడ్డి అని, ఇంత ధైర్యం కామారెడ్డికి ఉందా అని ఇక్కడి మట్టిని ముద్దాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ కు ఛాలెంజ్ చేస్తున్నామని, రానున్న ఎన్నికల్లో సుమారు 80 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని నిన్ను పదవీచ్యుతుడిని చేసి అధికారం చేపడతామన్నారు. బీసీ డిక్లరేషన్ తో పాటు ఇతర హామీలను ఇచ్చిన నీ నాలుకను కడిగిందే కామారెడ్డి అన్నారు. అక్రమ కేసులు పెట్టిన పోలీసులు బేషరత్తుగా వారిని విడుదల చేయాలని, లేదా తగిన పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమ సమాజ స్థాపనే ధ్యేయం అన్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రెండేళ్లుగా స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా సభలు, అధికారం చేపడతామన్నారు. బీసీ డిక్లరేషన్ తో పాటు ఇతర హామీలను ఇచ్చిన నీ నాలుకను కడిగిందే కామారెడ్డి అన్నారు. అక్రమ కేసులు పెట్టిన పోలీసులు బేషరత్తుగా వారిని విడుదల చేయాలని, లేదా తగిన పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమ సమాజ స్థాపనే ధ్యేయం అన్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రెండేళ్లుగా స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా సభలు, అభివృద్ధి పనులు ఎలా చేస్తారని, ఇదేనా నీ సమ సమాజ స్థాపన అని ప్రశ్నించారు. రేపు మేము అధికారంలోకి వచ్చాక నీ పరిస్థితి ఏంటి అని, మేము కూడా నీలాగే చేసి చూపిస్తామన్నారు.

చిల్లరగాళ్లు ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలు మాట్లాడితే ఒళ్ళు పగుల్తది షబ్బీర్ అలీ వెనుక రోహింగ్యాలు ఉన్నారని, ఆయనపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు ఆయన వెంట ఉన్నారని, విచారణ జరిపి రాజమండ్రి జైలుకు పంపించాలని కోరారు. ఇప్పటికైనా కామారెడ్డిలో నీ చర్యలు తగ్గించి ప్రజల మన్నులు పొందాలని షబ్బీర్ అలీకి సూచించారు. చిల్లరగాళ్లు ప్రెస్ మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఒళ్ళు పగుల్తాదని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చని మీరు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిది చిన్న తప్పు ఉన్నా స్పీకర్ ఫార్మాట్ లో ఆయనతో పాటు నేను కూడా రాజీనామా చేస్తానన్నారు. తప్పుడు ఆరోపణలు చేసి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రంలో ధర్మస్థాపన కోసం రామునికి రాక్షసులకు మధ్య జరిగే సంగ్రామంలో గెలిచి సెక్రటేరియట్ పై కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చిన ఫోర్ ట్వంటీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఎక్కడికిపోయినా కామారెడ్డిలో ఓడిపోయానని అంటున్నాడని, అందుకే కామారెడ్డి పై పగబట్టి సీఎం నిధులు ఇవ్వడం లేదన్నారు. ప్రజల తీర్పును గౌరవించి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి, కొడంగల్ లో ఖర్చు చేసిననిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలుగు కథ ద్వారా సమాజంలో మార్పు వస్తుంది

**కళాశాల వైస్ ఛాన్సలర్ గోవర్ధన్**



**చట్టం, బాసర :** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం ఆర్జీయూకేటీ బాసర, తెలుగు శాఖ ఆధ్వర్యంలో "కథ రాయడం ఎలా?" అనే అంశంపై ఒకరోజు కథా రచన కార్యశాల అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, కథా సాహిత్యం పట్ల వారికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. అతిధుల ప్రసంగాలు : సాహిత్యం సమాజం విశిష్ట అతిథిగా పాల్గొన్న ఓ.ఎస్.డి. ప్రొ. ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, "మన నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘటనలే కథలకు ముడిసరుకు. వాస్తవికతకు దూరంగా ఉంటే ఆ కథ పాఠకుడి మనసును తాకదు. సమాజంలోని రుగ్మతలను ఎండగట్టేలా, వాస్తవాలను ప్రతిబింబించేలా రచనలు ఉండాలి" అని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీయుకేటి వి.సి. ప్రొ. ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ, "సాంకేతిక విద్యనభ్యసించే విద్యార్థులకు సాహిత్యం పట్ల అభిరుచి ఉంచటం గొప్ప విషయం. పూర్వకాలంలో కథలు సమాజానికి దిశా నిర్దేశం చేసేవి. కానీ నేటి కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో పఠనాసక్తి తగ్గుతోంది. విద్యార్థులు మళ్ళీ పుస్తక పఠనం వైపు మళ్లాలి" అని కోరారు. ముఖ్య వక్త ప్రసంగం : శైలీ, శిల్పమే కథకు ప్రాణమన్నారు ముఖ్య వక్త. ఈ కార్యశాలకు ప్రముఖ కథా రచయిత, పరిశోధకులు డా. బి.వి.ఎస్. స్వామి వక్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కథ కేవలం కొన్ని పాత్రల సంభాషణ కాదని, అది జీవిత సత్యాన్ని అవిష్కరించే ఒక కళాఖండమని పేర్కొన్నారు. కథా నిర్మాణం కథలో ఎత్తుగడలు, నడక, ముగింపు ఎలా ఉండాలో వివరించారు. ఒక సాధారణ విషయాన్ని అద్భుతమైన కథగా మార్చేది 'శిల్పం' అయితే, దానికి జీవం పోసేది 'శైలి' అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.శిక్షణ అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా కథలను రాయించి, వారిలోని రచనా నైపుణ్యాలను మెరుగుపరిచే సూచనలు చేశారు. తెలుగుశాఖ అధ్యక్షురాలు డా". ఎం. రమాదేవి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆమె మాట్లాడుతూ, తెలుగు కథా సాహిత్యం యొక్క ఔన్నత్యాన్ని కథ ద్వారా సమాజంలో తీసుకురాగల మార్పును వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డా". ఎస్. విఠల్, డా". కె. మహేశ్, ఎస్. శేఖర్, సి.ఎస్.ఒ.డా". డి. రాజేశ్ తో పాటు అధ్యాపకులు డా". పి. గోపాలకృష్ణ డా".బి. విజయ్ కుమార్, డా". కె. రాయమల్లు, యు. ముత్యం, పి. రాములు, లక్ష్మి, డా". ఎస్. శ్రవణ్, డా". జి. దేవరాజు, ఎ. విజయ్, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రకుల దురహంకారం నశించాలి




**అగ్రకుల దురాహంకార దిష్టిబొమ్మ దగ్ధం**

**చట్టం నిజామాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి అహంకారానికి బలైపోయిన రెండు నెలల పసిపాప కుటుంబానికి న్యాయం చేయాలాని నిజామాబాద్ జిల్లా కన్వీనర్ పెద్ది వెంకట్రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమ.గత మూడు రోజుల క్రితం కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర జరుగుతున్న సందర్భంలో అగ్రకులాల దురంకారం మరొక్కసారి పడగ విప్పింది. ఈ నేపథ్యంలో కొంతమంది పేదలను జాతరలో రాకుండా అడ్డుకుంటే, చాకలి కులానికి చెందిన గణేష్ అనే వ్యక్తి ఈ తప్పుడు విధానాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేయటం జరిగింది . దీన్ని జీర్ణించుకోలేని శ్రీనివాస్ రెడ్డి అహంకారం గణేష్ ని పట్టుకొచ్చి గదిలో వేసి విపరీతంగా చావు దెబ్బలు కొట్టారు . నా భర్తను చంపుతారేమో అన్న భయంతో భార్య మౌనిక తన రెండు నెలల పాపను తీసుకుని వచ్చి అయ్యా పాపని చూసైనా వదిలిపెట్టమని చెప్పి ఆ రెడ్డి అహంకారి ముందు పాపని పెట్టింది. కనికరం లేని, కండ్లు కనిపించక ఆ పాప మెడ మీద కాలేసి తొక్కి చంపాడుఇది ఎక్కడి న్యాయం అని అన్నారు . "భేటీ బచావో బేటి పడావో" అని మొత్తుకుంటున్న బీజేపీ వాళ్లకు ఈ భేటీ కనిపించలేదా అని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు తో సహా ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు ఇప్పలేదు అంటే ఈ ఆర్ఎస్ఎస్ మతోన్మాదులకు హిందువుల మీద జరిగిన ఈ దురాహంకారం గుర్తులేదా! లేకుంటే అగ్రకుల పక్షపాతుల అని అన్నారు. పైగా అక్కడ ఉన్న ఎస్ఐ, సిఐలు నిర్బంధించి పాపను చంపిన శ్రీనివాస్ రెడ్డి అగ్రకులస్తులను వదిలేసి ఆ గణేష్ పైన నన్నే చంపడానికి వచ్చాడు అని 307 సెక్షన్ ప్రకారం అటెంప్టు మర్డర్ కేసుపెట్టడం అనేది సోచనీయం. అందుకు దుర్మార్గుల పక్కన దోషుల పక్కన నిలబడ్డ ఎస్ ఐ, సి ఐ, లని వెంటనే బాధ్యతల్ని తొలగించాలని నిజామాబాద్ జిల్లా చేతి వృత్తిదారుల సంఘం డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా అగ్రకుల దురహంకారుల దిష్టి బొమ్మను నిజాంమాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. నేరానికి పాల్పడిన శ్రీనివాస్ రెడ్డి తన వర్గ్యులపైన 302 సెక్షన్ ప్రకారం శిక్ష వేయాలని, శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## పైసలివ్వనిదే.. ఫైలు కదలదు

**చట్టం ;**నగర శివారులో కొందరు డిస్కం అధికారులది కనెక్షన్ల విషయంలో ఆడిందే ఆట..పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతోంది. తమ బినామీలతో పనులు చేయిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వారి తీరు మాత్రం మారడం లేదు. పైన చెప్పిన వ్యవహారంలో సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలోని కొండాపూర్ సబ్‌డివిజన్లో డిస్కం సిబ్బంది ముడుపుల బాగోతాన్ని కళ్లకు కట్టినట్లు చూపెడుతోంది.

## జిఓ 25 ను సవరించాలని ఉపాధ్యాయుల నిరసన




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని GO 25 ను సవరించాలని , ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... కాంప్లెక్స్ సముదాయ సమావేశంలో మధ్యాహ్న భోజన సమయం లో ప్రాథమిక ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తానుర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**చట్టం, తానుర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎల్వత్, వాడోన, కొలూర్ గ్రామాల్లో మంగళవారం మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం ఎల్వత్ గ్రామంలో రూ.2 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ రివ్యూ సమావేశం




**చట్టం, భైంసా :** ముధోల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బోస్లె నారాయణ రావు పాటిల్ ఆదివారంలో దిశా నిర్దేశంతో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమర సింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ షైక్ నుమాన్, ముధోల్ అసెంబ్లీ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మొహమ్మద్ షఫీ, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో రాభోయే రోజుల్లో యూత్ కాంగ్రెస్ సభ్యులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ సంస్థగత బలోపేతం కోసం కృషి చేసే వారికి పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసనసభ్యులు బోస్లె నారాయణ రావు పాటిల్, యూత్ కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ షఫీ మాట్లాడుతు... పార్టీ అభివృద్ధి సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు సమరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ముధోల్ అసెంబ్లీ అధ్యక్షులు మొహమ్మద్ షఫీ, వైస్ ప్రెసిడెంట్ నుమాన్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో ములుగుపల్లి పాఠశాల ముందంజ



**చట్టం భూపాల్ పల్లి ప్రతినిధి :** స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ 202526 రేటింగ్ లో మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో అవార్డు ప్రశంసా పత్రంను జిల్లా కలెక్టర్ మరియు డి ఈ ఓ రాజేందర్ చేతుల మీదుగా అందుకోవడం గర్వముగా ఉందని ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివ రావు అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ ఉన్నత పాఠశాలలకు నీటి వసతి మరుగుదొడ్లు హ్యాండ్ వాష్ బిహేవియర్ చేంజ్ కెపాసిటీ బిల్డింగ్ మిషన్ లైఫ్ కార్యక్రమాల లో రేటింగ్ ఇవ్వడం జరిగిందని ములుగు పల్లి ఉన్నత పాఠశాల 94.40 శాతం తో జిల్లాలోనే అగ్ర స్థానం లో నిలిచిందని హెచ్ ఎం సాంబశివ రావు అన్నారు. ఇదే స్ఫూర్తి తో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో పోటీ పడడానికి సిద్ధంగా ఉన్నామని ఉన్నారు. ఉపాధ్యాయుల సహకారం స్కావెంజర్స్ పని తీరు వల్లే జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించామని అన్నారు జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పురుషోత్తం, సునీత శ్రీనివాస్, ఉపాధ్యాయ బృదం దాసరి రాజేంద్ర ప్రసాద్, ఏ అనిల్ నాయక్, సక్కరం నాయక్, చేసారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS



## పదవ తరగతిలో అధిక మార్కులు సాధించి ఉన్నత స్థాయిని చేరుకోవాలి




**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రం లో పీఎం శ్రీ పాఠశాల ఆవరణలో మంగళ వారం నిర్వహించిన పదవ తరగతి వీడ్కోలు సమ్మేళనం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కట్ట. ఆంజనేయులు మాట్లాడుతూ రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు గత రెండు సంవత్సరాలు నుండి 100% అధిక మార్కులతో ఉత్తీర్ణ సాధించడం, పాఠశాల నుండి గత సంవత్సరం ముగ్గురు విద్యార్థులు త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం అని గుర్తు చేశారు. ఈ అంశాలను గుర్తించి 40 పాఠశాలలో రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను పీఎం శ్రీ పాఠశాలగా నామకరణం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు ఎంపిక కావడంతో బ్రెడ్ సొసైటీ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల పుస్తకాలు పుస్తకాలు అందజేయడం గర్వకారణం అని గుర్తు చేశారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు పి ఈ టి ఉపాధ్యాయులు నేర్పించిన శిక్షణలో భాగంగా జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన బోధన అవలంబించుకొని, ఉపాధ్యాయల ప్రోత్సాముతో అనేక రంగాలలో స్థిరపడ్డామని గుర్తుచేసుకొని జ్ఞాపకాలు స్థిరకాలం నిలిచిపోయే విధంగా చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి షెడ్డు ఏర్పాటు చేశారు. విద్యార్థిని, విద్యార్థుల దాహం తీర్చాలని సదుద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కట్ట. ఆంజనేయులు, పిఆర్టియు మండల అధ్యక్షులు టి. సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి కల్లూరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్ (బుజ్జి), ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి, ఎస్ఎంసి అధ్యక్షులు సుమలత, నీలా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, ధూపల్లి ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, పి ఆర్ టి యు మండల మాజీ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాందేవ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్‌ను కలిసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం లో మంగళవారం నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ను 2024 కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆరిఫ్ బాబా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా వారికి సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఆయన సూచించారు. తన వంతు కూడా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమిల్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ మాధవి లత





**చట్టం/ పరకాల :** పరకాల పురపాలక సంఘం 13వ వార్డు నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్ బొచ్చు మాధవి లత జాన్సన్ వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంగళవారం వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పలు కాలనీలలో డ్రైనేజీలలో నిల్వ ఉన్న చెత్త ను నీటి నిల్వలను పారిశుద్ధ్య సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాధవి లత జాన్సన్ మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు వార్డు ప్రజల ఆశీస్సులతో 13వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందడం జరిగింది. వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ఎంచుకొని ముందు అడుగు వేస్తానని ప్రజలకు వెన్న అంటూ ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొచ్చు విజేందర్ బొచ్చు భాస్కర్, మేకల దేవరాజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో బోధించాలి



**చట్టం/ పరకాల :** నడి కూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆహ్వానం మేరకు ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందని ఇస్రో సైంటిస్టులను పాఠశాల సందర్శనకు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. అనంతరం ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథంతో విద్యా బోధన చేయాలని అప్పుడే విద్యార్థులలో కొత్త ఆలోచనలు వస్తాయని అన్నారు. విద్యార్థుల పరిశోధనలే దేశ ప్రగతికి సోపానాలవుతాయని అన్నారు విద్యార్థులు ఎప్పుడు కొత్త ఆలోచనలతో ఉపాధ్యాయులను ప్రశ్నలు అడగాలని తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి కోసం వారికి ప్రయోగాత్మక, పరిశీలనాత్మక విద్యను అందించడానికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనీయులని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులలో చైతన్యం నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం ఇతరులకు మార్గదర్శనం. విద్యార్థుల చైతన్యం విజ్ఞానాన్ని తెలుసుకోవాలని ఆలోచన నన్ను ఆకట్టుకుంది అని తెలియజేశారు.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని అన్నారు.సుకృత విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించిన విధం విద్యార్థుల్లో ఉత్సాహం నింపిందని ఈ సందర్భంగా సైంటిస్ట్ సుకృత రాకెట్ మంచి సెట్ లైట్స్ పనితీరును ఇస్రో యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించే అందుకుగాను టెలిస్కోప్ బహుమతిగా ఇవ్వనైనది. అనంతరం పాఠశాల ఆవరణంలో పర్యావరణాన్ని కాపాడాలంటూ మొక్కను నాటారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ ఆయాలు అరుణ, రమ, సుశీల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను దగ్గరుండి చేయించిన కౌన్సిలర్ లావణ్య శ్రీధర్



**చట్టం / పరకాల :** పరకాల పట్టణంలోని 12వ వార్డు ఆకుల వాడ లో స్థానిక కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ దగ్గరుండి పలు కాలనీలలో సానిటైజేషన్ పనులను పూర్తి చేపించి వార్డులోని ఇంకేమైనా సమస్యలు ఉన్నాయో వార్డు ప్రజలను అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల పవన్ ,రహీం పాషా, జూపాక టోనీ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు లాప్ ట్యాప్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**చట్టం/హనుమకొండ:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో విద్యాసంస్థల ఏర్పాటుపై దృష్టి పెట్టండి

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తులపై ఆరోపణలు మానుకుని కళాశాల స్థలాల్లో విద్యాసంస్థల ఏర్పాటుకు నాయకులు కృషి చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

**రాజకీయ నాయకులు కృషి చేయాలి**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం రాజకీయ నాయకులు కృషి చేయాలన్నారు. కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. అరోరా ఇంజినీరింగ్ కళాశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాల, కర్షక్ బీఈడీ కళాశాలకు నాడు స్థలాలను ఎలా కేటాయించారని ప్రశ్నించారు. అలాగే అక్రమంగా స్థలాలను కబ్జా చేసుకుని కట్టడాలు చేసినా ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. అరోరా కళాశాల, సరస్వతి శిశు మందిర్, కర్షక్ బీఈడీ కళాశాలల భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను స్థాపించాలని డిమాండ్ చేశారు. కళాశాల ఆస్తుల విషయంలో రాజకీయాలు చేసే అర్హత ఎవరికీ లేదన్నారు.

**కళాశాల ఆస్తులను కాపాడింది విద్యార్థి సంఘాలే...**

కళాశాల ఆస్తులను కాపాడడం కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడింది విద్యార్థి సంఘాలు మాత్రమేనని నాయకులు పేర్కొన్నారు. విద్యావసరాల కోసం రైతుల వద్ద నుంచి సేకరించిన డిగ్రీ కళాశాల భూమిలో ఇతరులకు కేటాయించిన సమయంలో ప్రశ్నించకుండా రాజకీయ నాయకులు అప్పుడు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఇకనైనా ఆరోపణలు మానుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సూచించారు. మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలు ఏకమై జేఏసీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ, టీఎన్ఎస్ఎఫ్, పీడీఎస్యూ, బీవీఎం, జీవీఎస్, బీసీ, టీజేఎస్, విద్యార్థి సంఘాల నాయకులు అరుణ్, బాలు, సురేష్, విఠల్, వినోద్, లక్ష్మణ్, బులెట్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డ్రామాలు బంద్ చెయ్



- చందనపు స్మగ్లర్‌కు కామారెడ్డి గురించి ఏం తెలుసు
- ఎమ్మెల్యే బాధితులు ఒక్కొక్కరు వస్తున్నారు..
- గెలిచిన ఓడిన ప్రజల వెంట షబ్బీర్ అలీ

**చట్టం ప్రతినిధి కామారెడ్డి**

బీజేపీ అధిష్టానాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి తప్పు దోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకుడు గుడుగుల శ్రీనివాస్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఐరేణి సందీప్ కుమార్ మాట్లాడారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే దాడి జరిగిందని అబద్ధాలు ఆడుతున్నారన్నారు. రాజకీయాల్లో గెలవగానే సరిపోదని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. కానీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తీరు చూస్తుంటే దొంగే దొంగ అన్నట్టు ఉందన్నారు. కాలేజీ భూముల కబ్జా భాగోతం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో, తనపై దాడి జరిగిందంటూ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. నిజానికి వెంకటరమణారెడ్డిపై ఎవరూ దాడి చేయలేదని, ఆయనకు అత్యంత సమీప బంధువు, నిత్యం టచ్లో ఉండే వ్యక్తిని చర్చల పేరుతో పిలిపించి, స్వయంగా ఎమ్మెల్యే అనుచరులే ఆయనపై దాడి చేసి కారును ధ్వంసం చేశారన్నారు. ఈ నిజాన్ని దాచిపెటి. రాష్ట్ర నాయకత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ వెర్రిపుష్పాలను చేస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యేను పరామర్శించడానికి వస్తున్న నాయకుల చరిత్ర కూడా తక్కువేమీ కాదని, ఒకరు కాలేజీ భూముల కబ్జాకోరు అయితే, మరొకరు చందనపు స్మగ్లింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న రాకేష్ రెడ్డి అన్నారు. ఇలాంటి వ్యక్తుల పక్కన చేరి నీతులు చెబుతుంటే కామారెడ్డి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. పొద్దున లేస్తే ముస్లింలు, రోహింగ్యాలు, గుళ్ళు, దేవుళ్ళు అంటూ మత రాజకీయాలు చేయడం తప్ప, నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడితే నోరు పడిపోతుందా అని ప్రశ్నించారు. ఓడినా గెలిచినా, కరోనా కష్టకాలంలోనూ, వరదల్లోనూ ప్రజల వెంటే ఉంటూ అండగా నిలిచే మా నాయకుడిని విమర్శించే స్థాయి మీకు ఉందా.? ఆయనకు పదవులతో సంబంధం లేదని, ప్రజల గుండెల్లో చోటు ఉందన్నారు.మీ క్యాంప్ కార్యాలయం వద్దకు మహేందర్ రెడ్డి తప్ప, కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వ్యక్తి వచ్చాడని నిరూపించగలరా నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి మేము సిద్ధం అని సవాల్ చేశారు. మీ గ్రాఫ్ పడిపోతోందని, అవినీతి చిట్టా బట్టబయలవుతుందని భయపడి ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. బాధితులు ఒక్కొక్కరుగా ధైర్యంగా వస్తున్నారని, మీ అవినీతి సామ్రాజ్యం కూలిపోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పిచ్చి వేషాలు వేస్తే ప్రజలు మిమ్మల్ని మళ్ళీ అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వరని, ఇదే మీకు మొదటి, చివరి ఎమ్మెల్యే పదవి అవుతుందన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ

**చట్టం శంకరపట్నం :**



తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలంలోని కొత్త గట్టు, మెట్పల్లి, కేశవపట్నం, తాడికల్, కన్నాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. "సోల్జర్‌కు గన్ను – స్టూడెంట్‌కు పెన్ను" అనే నినాదంతో, సురేష్ ఆత్మారామ్ మహరాజ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సరస్వతి కటాక్షం కలిగిన పెన్నులు, పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరమని పేర్కొన్నారు. ఈ సహాయం విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతర్పుల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, జుజురి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాయి కు చట్టబద్ధత లేదు...



**... ఎన్నికలు నిర్వహిస్తే కోర్టుకెళ్లి రద్దు చేపిస్తాం..**
**...క్రీడాయి కుటుంబ సభ్యులు గమనించాలి....**
**.... అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అతిమాముల రమేష్ గుప్తా..**
**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)**

క్రీడాయి కు ప్రభుత్వం చే ఎటువంటి చట్టబద్ధత లేదని కామారెడ్డి రియల్ ఎస్టేట్, అండ్, డెవలపర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అతిమాముల రమేష్ గుప్తా అన్నారు. మంగళవారం ఆయన సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రీడాయి అధ్యక్షులు పున్నరాజేశ్వర్ , ప్రధాన కార్యదర్శి లడ్డూరి లక్ష్మీపతి యాదవ్ , కోశాధికారి కొక్కొండ రవీందర్ గుప్త కలిసి రిజిస్ట్రేషన్ నెంబర్ 61/2016 సంవత్సరంలో చేసుకోవడం జరిగిందన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు రీన్యువల్ చేయడం లేదని ఆరోపించారు. కనీసం కూర్చొని మాట్లాడుకోవడం కూడా చేయలేదని, అప్పుడు 41 మందితో కలిసి కామారెడ్డి రియల్ ఎస్టేట్ ,అండ్, డెవలపర్స్ అసోసియేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఇప్పుడు మళ్లీ అక్రమంగా కొత్తగా 27 మంది సభ్యులతో కలిసి క్రీడాయి ఎలక్షన్ నిర్వహిస్తున్నారని, దీనికి రిజిస్ట్రేషన్ లేదని, కనీసం బ్యాంక్ అకౌంట్ లేదని తెలిపారు. క్రెడా , క్రెడా అంటే నా కుటుంబమని, ఎవరు కూడా అన్యతగా భావించకుండా నూతన క్రీడాయి ఏర్పాటు చేసుకోవడంకోసం ఎన్నికల కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం అసోసియేషన్ రెన్యువల్ తీసుకోవాలని కోరారు. ఒకవేళ ఎలక్షన్లు చేసిన కూడా చట్ట విరుద్ధం అని అన్నారు. కోర్టుకెళ్లి ఎన్నికను రద్దు చేయిస్తానని తెలిపారు, ఈ సందర్భంగా క్రీడాయి కుటుంబ సభ్యులకు విషయం తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడాయి నూతనంగా ఏర్పాటు చేసే సంఘానికి ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం రిజిస్ట్రేషన్ కూడా రీన్యువల్ చేయలేదన్నారు. కుటుంబ సభ్యులు తెలుసుకోవాలని కోరారు

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**చట్టం/హనుమకొండ:** పరకాల మున్సిపాలిటీ పరిధిలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఇతర అధికారులతో పరకాల మున్సిపాలిటీకి సంబంధించి తాగునీటి సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా కి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ప్రతిరోజు నీటి సరఫరా గురించి ,కలెక్టర్ కు మున్సిపాలిటీ కమిషనర్, అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సరఫరా లో ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ సుచరణ్, ఏఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ ఓ గా రవీందర్ గౌడ్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ గా రవీందర్ గౌడ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధితులు స్వీకరించిన అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

**ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్**



**చట్టం ఆర్మూర్:** ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ , ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. మంగళవారం రోజు ఆయన ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ రేపటి నుండి తెలంగాణ లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఐదు విజయ సూత్రాలను తెలియజేశారు. విద్యార్థులకు ఇంటర్ విద్య ఎంతో కీలకమని, శ్రద్ధగా చదువుకొని పరీక్షలు బాగా రాయాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా విద్యార్థులకు పలు రకాల విషయాలపై మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి




**చట్టం ఆర్మూర్:** తెలంగాణా ఎస్సీ స్టడీ సర్కిల్, నిజామాబాదు మార్చ్ 1 న జరిగే అర్హత పరీక్ష హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి. తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల స్టడీ సర్కిల్ వారు రాష్ట్ర స్థాయి ఉద్యోగ పోటీ పరీక్షలకు గాను నిజామాబాద్ లో తలపెట్టిన ఐదు(05) నెలల ఉచిత శిక్షణ కొరకు తేది.01/03/2026 రోజు G.G, గిరి రాజ్ డిగ్రీ కళాశాల లో ఉదయం 11.00గం. నుండి మధ్యాహ్నం 1.00గం. వరకు నిర్వహింపబడే అర్హత ప్రవేశ పరీక్ష నిమిత్తమై హాల్ టికెట్లును తేది.25/02/2026 నుండి http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా అభ్యర్థులకు షెడ్యూల్డ్ కులాల డిప్యుటి డైరెక్టర్ రాజగంగారం, హానరరి డైరెక్టర్ డి.సోమశేఖర్ తెలంగాణా ఎస్సీ స్టడీ సర్కిల్, సంయుక్తంగా కోరడమైనది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆదార్ కార్డు తీసుకొని పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు Ph No. 9440196945, 9951199460, 9490511953 సంప్రదించగలరు.

## గుండెపోటుతో మాజీ కౌన్సిలర్ మృతి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్మూర్ పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొక్కుల రమాకాంత్, మంగళవారం రోజు సాయంత్రం అరుణాచలం దగ్గర, గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని పలువురు రాజకీయ నాయకులు, ఆయన ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయన అకాల మరణం మాకు ఎంతో బాధ కలిగించింది అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గంట కళావతి



**చట్టం /పరకాల :** పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన రాసమల్ల నరేష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మంగళవారం నరేష్ నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.

## విజయ్ దేవరకొండ వివాహ విందుకు షబ్బీర్ అలీకు ఆహ్వానం



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** మార్చ్ నాలుగో తేదీన జరిగే ప్రముఖ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ విందుకి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంగళవారం ఆహ్వానించారు. షబ్బీర్ అలీ స్వగృహం కు వచ్చిన హీరో ఆనంద్ దేవరకొండను ఇంట్లోకి ఆహ్వానించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తేనీటి విందులో పాల్గొని వివాహ విందుకు షబ్బీర్ అలీ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సిగరేట్ల అమ్మకాలపై వేములవాడలో ఆకస్మిక దాడులు

**టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్**



**వేములవాడ :ఫిబ్రవరి 24:చట్టం :** ఈరోజు నకిలీ సిగరేట్ల విక్రయాలపై జిల్లా గారి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా,సూపర్ మార్కెట్,పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాప్స్,సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తూ, నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ టాస్క్ లో టాస్కోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## వేములవాడ అభివృద్ధి పురోగతిపై సమీక్ష సమావేశం



**వేములవాడ, ఫిబ్రవరి 24: (చట్టం):** సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇతర దేవాదాయ శాఖ అధికారులు.. ప్రభుత్వం వేములవాడ దేవాలయంలో చేబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాలు, వసతుల విస్తరణ వంటి అంశాలపై చర్చ.. వేములవాడ లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన మంత్రులు..

## సీఐ ని మర్యాదపూర్వకంగా కౌన్సిలర్ మాధవి లత జాన్సన్



**చట్టం /పరకాల :** పరకాల సిఐ క్రాంతి కుమార్ ని 13వ వార్డు కౌన్సిలర్ బొచ్చు మాధవి లత జాన్సన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్ కు సీఐ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొచ్చు విజేందర్ బొచ్చు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలు పరిశుభ్రపరచాలని స్థానికుల డిమాండ్



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని 14వ వార్డులో మురుగు కాలువలు రెండు నెలలుగా శుభ్రపరచకపోవడంతో తీవ్ర అసౌకర్యం నెలకొంది అని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో జేసీబీ యంత్రం సహాయంతో తవ్విన మట్టి కాలువలో పడిపోవడంతో పాటు చెత్త కూడ పేరుకుపోయి, కాలువ పూర్తిగా మురికిగా మారిందని వారు పేర్కొన్నారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సకాలంలో శుభ్రపరిచే చర్యలు చేపట్టకపోవడంతో కాలుష్యం పెరిగి, దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని 14వ వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు ఈ దుర్వాసన కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి నెలలు గడిచినా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి మురుగు కాలువలను శుభ్రపరచి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లను సన్మానించారు. అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరు కౌన్సిలర్లను ఒక చోటకు చేర్చి సన్మానించడం గొప్ప విషయం అని అన్నారు. 36 మంది కౌన్సిలర్లు ఒక చోటుకు చేరడం గతంలో ఎప్పుడు జరగలేదని అది అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత్రమే జరిగిందని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామని, పాలకవర్గ సభ్యులు కూడా తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు మెడిసిటీ దాము, వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య, ముఖ్య సలహాదారులు రిటైర్డ్ ఎంఈవో సాయన్న, మెంబర్లు లింబాద్రి గౌడ్, మల్లేష్ గౌడ్, ఒడ్డేన్న, చిన్నారెడ్డి, నరేష్ ప్రముకులు తమ్మీ శ్రీనివాస్, వెంకట్ రామిరెడ్డి, గిరి, శెట్పల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఘటనపై తీవ్ర నిరసన

**దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**భారి కొవ్వొత్తుల ర్యాలీ**




**చట్టం ఆర్మూర్:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేరా గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా జరిగిన అసాంఘిక హింసాత్మక చర్యలను ఖండిస్తూ, ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రజక సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మీరా శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి సంఘాల నాయకులు పలు ప్రజా సంఘాల సభ్యులు, పిడిఎస్యు, యుఎస్ఎఫ్ఐ, సిపిఐ సహా వివిధ సంఘాల నాయకులు కొవ్వొత్తులతో భారీ కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక దంపతులు గణేష్, మౌనికలపై జరిగిన దాడి వారి పసిపాప మరణానికి దారితీసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులుగా పేర్కొన్న శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. మనం ఏ సమాజంలో బ్రతుకుతున్నాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు, దళిత బహుజన సంఘాల సభ్యులు కొక్కెర భూమన్న, పిడిఎస్యు నాయకులు నరేందర్, నాగరాజు, శ్రీధర్, వివిధ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ బ్యాంక్‌తో అద్దెకు శిరస్త్రాణం



**ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు భరోసా**

**కంటోన్మెంట్: ఫిబ్రవరి 24:చట్టం ప్రతినిధి:**

ద్విచక్రవాహనదారుల ప్రాణాలను రక్షించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ బ్యాంక్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. సికింద్రాబాద్ లో తొలి హెల్మెట్ బ్యాంక్ సోమవారం ప్రారంభించిన ట్రాఫిక్ అధికారులు, బేగంపేట్ లో రెండో హెల్మెంట్ బ్యాంకుకు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్స కార్యక్రమానికి ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారుల ను గుర్తించి వారి వివరాలు సేకరించి వారికి హెల్మెట్‌ను అప్పుగా ఇవ్వడమే ఈ హెల్మెంట్ బ్యాంకు ప్రధాన ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు.ఇలా హెల్మెట్ తీసుకున్న వాహనదారులు 24 గంటల లోపు కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, అప్పుగా తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి హెల్మెట్ బ్యాంక్‌లో జమ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ద్విచక్ర వాహనదారుల మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లనే జరుగుతున్నాయని తమ అధ్యయనంలో తేలిందన్నారు. తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించకపోవడానికి కొందరు హడావిడిలో ఇంట్లో మరిచిపోయామని, జుట్టు రాలిపోతుందనే భయంతో, లేదా తల-మెడ నొప్పుల కారణంగా ధరించడం లేదని వివిధ సాకులు చెబుతున్నారని వెల్లడించారు. హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలతో పాటు తాజాగా ఈ హెల్మెట్ బ్యాంక్ ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకుంటు న్నట్లు వెల్లడించారు. చలానా విధించడం మాత్రమే కాకుండా, ప్రాణ రక్షణపై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అప్పుగా తీసుకున్న హెల్మెంట్ ను తిరిగి 24 గంటల తరువాత అదే హెల్మెట్‌ను బ్యాంక్‌లో తిరిగి జమ చేయాలని డీసీపీ రాహుల్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్, బేగంపేట్ లో ఈ హెల్మెంట్ బ్యాంకులకు అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపిన ఆయన రానున్న రోజుల్లో అల్వాల్, తిరుమలగిరి ప్రాంతాల్లో కూడా ఈ హెల్మెట్ బ్యాంక్‌ను విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, బేగంపేట ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి, తిరుమలగిరి సీఐ సర్దార్ నాయక్, అల్వాల్ సిఐ శంకర్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



- **సి ఎస్, కె. రామకృష్ణారావు**

**చట్టం ;పెద్దపల్లి , ఫిబ్రవరి- 24:**

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు.

పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## మొక్కజొన్న రైతులకు డబ్బులు చెల్లించాలి



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజి వాడి సింగిల్ విండోలో విక్రయించిన మొక్కజొన్న పంట డబ్బులను వెంటనే చెల్లించాలని మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో రైతులు సొసైటీ కార్యాలయానికి చేరారు. ఈ సందర్భంగా సీఈవో దేవేందర్ అధికారులతో మాట్లాడాలని తమ చేతిలో ఏం లేదని సమాధానం ఇచ్చారు. దీంతో అక్కడి నుండి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు మార్క్ పెడు డిఎం శశిధర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు రెండు రోజుల్లోగా మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల అవుతాయని అంతవరకు ఓపిక పట్టాలని ఆయన కోరారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వారా ఉన్నతాధికారులకు వివరించామని రైతులు ఆందోళన చెందవద్దని తప్పకుండా డబ్బులు వస్తాయన్నారు .ఈ కార్యక్రమంలో నర్సాపురం లింగం గడ్డమీది వెంకట్రావు ప్రభాకర్ రాజేశ్వరరావు రాజయ్య సారంగ బాబా తదితరులు ఉన్నారు

## కులమతాలు లేని సమాజం కోసం పోరాటం చేసిన తొలి మహిళ ఈశ్వరి భాయిడాక్టర్ గీతా రెడ్డి



**కంటోన్మెంట్: ఫిబ్రవరి 24:చట్టం:** బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ధీశాలి, ఉక్కు మహిళ ఈశ్వరి భాయి అని డాక్టర్ గీతా రెడ్డి వెల్లడించారు.ఈశ్వరి భాయి 35వ వర్ధంతి కార్యక్రమంకు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.మహిళల విముక్తి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జైలుకు వెళ్లడానికి వెనకాడలేదని గుర్తు చేశారు.నేటి తరం మహిళ లు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని పోరాట పటిమను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.టీచర్ గా సేవలు అందించి రాజకీయంలో ఎదిగారని తెలిపారు.దుర్గాబాయి దేశ్‌ముఖ్, రమాబాయి వంటి వారిని ఆదర్శంగా తీసుకుని మహిళల విముక్తి కోసం ఆమె నిరంతరం శ్రమించారని,కుల నిర్మూల న జరిగినప్పుడే ఆమెకు నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేశారని,ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుని రాజకీయాల్లో రాణించాలని కోరారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి రాజకీయంలోకి అడుగుట్టిన ఆమె కార్పొరేటర్ నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య,జేబీ రాజు,ధర్మేంద్ర కుమార్,డాక్టర్ రామచంద్ర రెడ్డి, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్‌లో 43 డివిజన్లలో వెంటనే రీ పోలింగ్ జరిపించాలి

- **ఎన్నికల్లో అవకతవకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఈసీకి ఫిర్యాదు చేస్తాం....**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్...**

**పెద్దపల్లి : ఫిబ్రవరి 24 : (చట్టం):** ఇటీవల రామగుండంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అవినీతి ఆరోపణలకు పాల్పడి 43 డివిజన్ లలో బి ఆర్ఎస్ నాయకులను బెదిరించి కాంగ్రెస్ నాయకులను గెలిపించుకున్నాడని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు రామగుండం కార్పొరేషన్ ఎన్నికలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 డివిజన్ లలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు యదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, స్ట్రాంగ్ రూమ్ వద్ద కరెంటు సరఫరా నిలిపివేసి ఆ సమయంలో ఓట్ల మార్పిడికి పాల్పడ్డారని ఆరోపించారు. బ్యాలెట్స్ బాక్స్ ఓపెన్ చేస్తే దాదాపు ఓట్లు అన్ని ఓట్లు కాంగ్రెస్కే పడ్డాయని, కానీ డివిజన్లో వారీగా ప్రజలు తాము బి ఆర్ఎస్ కే ఓటు వేశామని తెలిపారని, దీన్నిబట్టి ఎమ్మెల్యే తన పదవీ బలంతో బ్యాలెట్ బాక్స్ లు తారుమారు చేశారని, తమకు ఈ విషయమై అనుమానం ఉందని, ఈ విషయంపై మరియు అధికార పార్టీకి తొత్తులుగా పనిచేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోకపోతే త్వరలోనే రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ 43 డివిజన్ లలో రీ పోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఎంతో ఆసరా



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని స్థానిక తాసిల్ కార్యాలయంలో మంగళవారం 42 అర్హులైన షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేరేంటి కళ నెరవేర్చడానికి పేద కుటుంబానికి చెందిన వారి కోసం ప్రభుత్వం షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలు ఎంతో దోహదపడతాయని వీటిని వినియోగించుకోవాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ముఖ్యంగా మహిళలు వడ్డీ లేని రుణాలు పొంది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలను వినియోగించుకొని పేదరికాన్ని జయించాలని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు సందర్భంగా సాలాపూర్ గ్రామంలో అతి పురాతనమైన నందీశ్వర ఆలయం ఉన్నందున అక్కడ గుడి నిర్మాణానికి పునర్నిర్మాణ పనులు చేపట్టి పటిష్టమైన ఘాట్లు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ పవన్ చంద్ర తో పాటు ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎస్సై నవనీత్ రెడ్డి సీఐ కిరణ్ కుమార్ తో పాటు బాసర తీగల వెంకటేశ్వర్ గౌడ్, టాక్లీ, విష్ణు, దొడపూర్, సతీష్, లబ్ది ,శంకర్, బిదిరెల్లి, విశ్వనాథ్ పటేల్, ఓని, జాదవ్ జగదీష్ పటేల్, కిర్గుల్ (బి) సరోజినీ రామ్ రెడ్డి, కిరుగుల్ (కె) ప్రీతి సురేష్, కౌట సోలాంకి సుశీల బాబురావు, సోలాపూర్ గాదేవార్ ముత్తుబాయి, నాయకులు పుట్నాల సాయినాథ్ పటేల్, బాసర మండల అధ్యక్షులు బిజెపి రాజేశ్వర్, సాయిబాబా మాజీ జెడ్పిటిసి రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొనగా అనంతరం బాసర తాసిల్ కార్యాలయంలో నూతనంగా ఆధార్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. గతంలో ఆధార్ సేవల కొరకు నిజాంబాద్ భైంసా పట్టణం వెళ్లే వారమని ఇక ఆధార్తో ఎన్నో అనుసంధాన లాభాలు ఉన్నప్పటికీ సౌకర్యం లేనిచో నష్టపోయిన పలు లబ్ధిదారులు ఇక సులభమైన మార్గాన్ని ఎంచుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com